వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 01, మే 2024 16 పేజీలు



# ఎస్సెస్సీ ఫలితాల్లో షైన్ విద్యార్థుల ప్రభంజనం





**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నేలా విద్యారంగంలో విశిష్ట సంస్థగా పేరొందిన షైన్ విద్యార్థులు మంగళవారం విడుదలైన పది ఫలితాలలో తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకే తలమానికంగా నిలిచారు. షైన్ అంటే కేవలం ఐఐటినే



16 పేజీలో

■ చంద్రశేఖరరావు ఆత్మ మోదీని అవహించింది

■ భాజాపా ఢిల్లీ సుల్తాన్‌లను గద్దెదించాల్సిందే

■ ఇండియా కూటమి గెలిపించాలి, రాహుల్ గాంధీని ప్రధాని చేయాలి

■ జన జాతర సభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త**
భారతీయ జనత పార్టీని మళ్లీ అధికారంలోకి తెస్తే ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తుందని తెలంగాణ

# బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు రద్దు చేస్తుంది

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ జన జాతర భారీ బహిరంగ సభను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై ప్రసంగించారు. పది సంవత్సరాలు పరిపాలించిన తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అక్రమ కేసులు పెట్టి కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టి అధికారంలోకి వచ్చామని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన జయశంకర్ సార్ పరకాల నియోజకవర్గంలోనే ఉన్నారు. 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా కెసిఆర్ జయశంకర్ సారు ను స్మరించలేదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన ఆ రోజే అక్కంపేట గ్రామాన్ని జయశంకర్




# చదువులు వెరీ 'పూర్'



● వెనుకబడ్డ వరంగల్, పది ఫలితాల్లో 22వ స్థానం


● ఇంటర్ ఫలితాల్లో కూడా 22వ స్థానం

● 'రీడింగ్' రాకుండానే టెన్త్ క్లాస్‌లోకి వెళ్తున్న వైనం

● పట్టింపులేని విద్యాశాఖాధికారులు

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :**
చదువుల్లో వరంగల్ జిల్లా వెనకబడి పోతోంది. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత మహా నగరంగా పెద్ద జిల్లాగా ఉమ్మడి వరంగల్ పేరొందింది. జిల్లాల విభజనలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా భూపాలపల్లి, ములుగు, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జనగాం అనే ఆరు జిల్లాలుగా విభజనకు గురైంది. ఈ జిల్లాల్లో మహానగరంగా పేరొందిన వరంగల్ నగరం రెండు జిల్లాలుగా విభజించారు. నగరం హనుమకొండ, వరంగల్ జిల్లా పరిధిలోకి విభజనకు గురైంది. ఈ

2పేజీలో



# నిప్పును తలపించే విధంగా మండుతున్న ఎండలు

**-నేటి నుండి పెరుగనున్న ఉష్ణోగ్రతలు**
**-ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**-అత్యవసరమైతేనే బయటకు రావాలి**
**-ఇన్ని రోజులు ఒకెత్తు.. మే నెల ఒకెత్తు**
**-ఎండి సివిల్ సర్జన్ ఆర్.ఎం జగదీశ్వర్**

*మహబూబాబాద్,ఏప్రిల్30,ప్రభాతవార్త*

నిప్పును తలపించే విధంగా ఎండలు మండిపోతున్నాయని ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జనరల్ హస్పిటల్ ఎం.డి సివిల్ సర్జన్ రెసిడెంట్ మెడికల్ ఆఫిసర్ డాక్టర్ జగదీశ్వర్ అన్నారు. మంగళవారం ఆయన వార్త విలేఖరితో మాట్లాడుతూ రోజురోజుకు ఉష్ోగ్రతలు విపరీతంగా పెరుగుతున్నాయని నేటి నుండి మే నెల ప్రారంభం కావ డంతో మరింత పెరిగే అవకాశం ఉందని వృద్ధులు, చిన్నపిల్లలు ప్రతి ఒక్కరు అత్యంత జాగ్రత్తగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉదయం పనులను 10గంటల లోపు ముగించుకొని తిరిగి ఇంటికి రావాలని ఎట్టి పరిస్థితుల్లో ఎండలో పని చేయకూడదన్నారు. సాయంత్రం 5గంటల తర్వాత మాత్రమే బయటకు రావాలని సూచించారు.

**-వడదెబ్బ లక్షణాలు:**

వడదెబ్బ తగిలిన వారికి విపరీతమైన జ్వరం, వాంతులు, విరెచనాలు అవుతాయి. అదేవిధంగా ఎండ మెదడుపై పడడంతో అతను నిరసించే ప్రమాధం ఉందన్నారు.

**-వడదెబ్బ తగిలిన వ్యక్తికి చేయాల్సిన ప్రథమ చికిత్స:**

వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడ ప్రదేశానికి తీసుకరావాలన్నారు. చల్లని నీటిలో గుడ్డను తడిపి శరీరం మొత్తం తుడువాలన్నారు. అతనికి ఓఆర్ఎస్ పాకెట్, మజ్జిగను అందజేయాలి. ఆతర్వాత అతన్ని సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి వైద్యున్ని సంప్రదించి చికిత్స అందేలా చూడాలన్నారు.



**-ఎండ వేడి నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తెల్లని నూలు వస్త్రాలు, లూజు దుస్తులు ధరించడం మంచిదన్నారు. గొడుగు, టోపి, రుమాలు ధరించాలన్నారు. వెంట మంచి నీరు తీసుకెళ్లాలన్నారు. ద్రవ పదార్థాలు కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ పాకెట్‌లు, నిమ్మరసం వంటివి ఎక్కువగా తీసుకో వాలన్నారు. మటన్, చికెన్‌లు లాంటి పదార్థాలు తగ్గిం చడం ఉత్తమం అన్నారు. ఎక్కువగా విశ్రాంతి తీసుకో వాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు వ్యాయా మాలు చేయవద్దన్నారు. టీ, కాఫిలు తీసుకోరాదన్నారు. వీటి వల్ల డిహైడ్రెషన్ భారీన పడే అవకాశం ఉందన్నారు. ఎండ ఎక్కువగా ఉండడం వలన శరీరంలోని సొడియం, లవణాలు శాతం తగ్గె ప్రమాధం ఉందన్నారు. చిన్నపిల్లల శరీర పరిమాణం తక్కువగా ఉండడం వలన వారిపై తొందరగా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. కారులో క్కువసేపు కూర్చునప్పుడు అది ఐరెన్‌తో తయారైనందున వేడి మనిషిమీద పడి మరణించే అవకాశం ఉంద న్నారు. ఎండ మనిషి మెదడుపై పడి మానవుడు అపస్మారక స్థితికి చేరు కొని ఎక్కువసేపు అలానే ఉంటే వ్యక్తి చనిపోయే ప్రమాధం కూడా ఉందన్నారు. ఏది ఏమైనా ప్రజలు అప్రమత్తతో వ్యవహరిస్తూ ఎండ భారిన పడ కుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేడి నుండి జాగ్రత్తలు, సలహాలు, సూచనలకై డాక్టర్ జగదీశ్వర్ సెల్ నెంబర్: 8008553224 ను సంప్రదించవచ్చని తెలిపారు.

# చదువులు వెరీ 'పూర్'

*మొదటి పేజి తరువాయి*

ఈ జిల్లాల్లో మహానగరంగా పేరొందిన వరంగల్ నగరం రెండు జిల్లాలుగా విభజించారు. నగరం హనుమకొండ, వరంగల్ జిల్లా పరిధిలోకి విభజనకు గురైంది. ఈ రెండు జిల్లాలోని నగర కేంద్రంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు కొనసాగుతున్నాయి. ఇటీవల విడుదలైన విద్యాశాఖ ఫలితాల్లో హనుమకొండతో పోలిస్తే..వరంగల్ వెనుకబడిపోయింది. కొద్ది రోజుల క్రితం ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రంలో 22వ స్థానంలో వరంగల్ నిలిచింది. అలాగే మంగళవారం విడుదలైన టెన్త్ క్లాస్ ఫలితాల్లో కూడా వరంగల్ జిల్లా 92.2 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 22వ స్థానాన్ని నిలుపుకుంది. ఇదే టెన్త్ క్లాస్ ఫలితాల్లో హనుమకొండ మాత్రం 95.99 ఉత్తీర్ణత శాతంతో రాష్ట్రంలో 10వ స్థానంలో నిలిచింది. అయితే ఫలితాల్లో వరంగల్ జిల్లా వెనుకబడిపోవడం చర్చనీయాంశంగా మారింది.

**బాలికలదే హవా..**

వరంగల్ జిల్లాలో పదో తరగతిలో 9,445 మంది బాల,బాలికలు పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 8,708 మంది పాసయ్యారు. ఈ ఏడాది కూడా ఫలితాల్లో బాలకలదే హవా కొనసాగింది. 4,613 మంది బాలికలు పరీక్షలకు హాజరుకాగా, 4,305 మంది ఉత్తీర్ణత సాధించారు. అంటే 93.32శాతం మంది పాసయ్యారు. అలాగే 4,832 మంది బాలురు పరీక్షలకు అటెండ్‌కాగా, 4,403 మంది ఉత్తీర్ణత సాధించాగా, 91.12 శాతం నమోదైంది. వెరసి మొత్తం 93.20 శాతం మంది బాలబాలికలు పాసయ్యారు. ఇందులో 76 పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే 80 మంది 10/10 జీపీఏ సాధించారు. వీరిలో 14 మంది విద్యార్థులు ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల వారు ఉండగా, 66 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన వారు ఉన్నారు.

**రీడింగ్ రాకుండానే టెన్త్ క్లాస్‌లోకి..**

టెన్త్ క్లాస్ ఫలితాలు మెరుగుపడకపోవడానికి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యపు ధోరణి కారణంగా నిలుస్తుంది. ఖాళీ పోస్టుల భర్తీ చేపట్టకపోవడం వంటి వాటితో బోధనకు ఆటంకం ఏర్పడింది. విద్యాశాఖ పర్యవేక్షణ లోపం కూడా ఆశించిన ఫలితాలు రాలేకపోయాయయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉత్తీర్ణత శాతం మెరుగుపడడానికి తీసుకున్న చర్యలపై పర్యవేక్షణ కరువైంది. గతంలో ఎప్పుడు నిర్వహించని విధంగా ప్రీ ఫైనల్ పరీక్షలకు ముందు స్పెషల్ టెస్టులను నిర్వహించారు. అయితే ఈ టెస్టుల నిర్వహణ, ఫలితాలపై సమీక్ష చేయలేదు. దీంతో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కరువైంది. పరీక్ష కేంద్రాల్లో లభించిన సహాకారాన్ని కూడా వినియోగించుకోలేని స్థితిలో ఉన్న వారే ఫేయిలయ్యారనే అభిప్రాయాలు ఉపాధ్యాయుల నుంచే వినపడుతుంది. దీనికి 6 నుంచి 9వ తరగతి వరకు కనీసం రీడింగ్, రైటింగ్, కనీస సామర్థ్యాలు రాకుండానే టెన్త్ క్లాస్‌లోకి అడుగిడుతుండడమే కారణంగా పేర్కొంటున్నారు. 6 నుంచి 9వ తరగతుల ఎఫ్ఏ పరీక్షల నిర్వహణపై సంబంధిత టీచర్ల నిర్లక్ష్యం టెన్త్ క్లాస్ ఫలితాలపై పడుతుంది. 6 నుంచి 9వ తరగతుల ఎఫ్ఏ, ఎస్ఏ-1, ఎస్ఏ-2 పరీక్షలు చూసిరాత పరీక్షలుగా మారడం కూడా టెన్త్ ఫలితాలపై ప్రభావం చూపెడుతుందని చెప్పివచ్చు. ఏ విద్యా సంవత్సరంలోనైనా టెన్త్ క్లాస్‌పై..ఆ ఫలితాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారే..కానీ 6 నుంచి 9వ తరగతులను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నవి. టెన్త్ క్లాస్ ఫలితాలపై పలువురు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ రోజు బడికి వెళ్లినా..ఆరు నుంచి 10వ తరగతి వరకు అదే బడికి పంపించినా..మా పిల్లలు పాస్ కాలేకపోవడమేమిటి..? అని ప్రశ్నిస్తున్నారు.

**తనిఖీలకు రాం..రాం..**

వరంగల్ జిల్లా టెన్త్ క్లాస్ ఫలితాల్లో వెనుకబడిపోవడానికి టీచర్ల ఇష్టారాజ్యంతో పాటు విద్యాశాఖాధికారులు తనిఖీలకు రాం..రాం..చెప్పడమే కారణంగా పేర్కొంటున్నారు. గత విద్యాసంవత్సరాల్లో ఉత్తీర్ణత శాతం తగ్గిన బడులకు, ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీస్‌లు ఇచ్చి చేతులుదులుపుకున్నారే..కానీ ఆ బడులలో సమీక్ష చేపట్టి చర్యలకు దిగలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. షోకాజ్ నోటీస్‌లకు ఇచ్చిన వివరణలపై కూడా చర్యల్లేవు. ఏళ్ల తరబడి ఫలితాల్లో వెనుకబడిన బడులను తనిఖీలు చేయలేకపోయారు. దీంతో నగరంలో ఉన్నా కూడా భయంలేని రీతిలో పాఠశాలల నిర్వహణ కొనసాగిందనే ఆరోపణలు ఉన్నవి. టెన్త్ ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి ప్రభుత్వం సూచించిన లక్ష్య అమలు పరంగా జిల్లా విద్యాశాఖాధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నవి. ఉదయం, సాయంత్రం వేళల్లో కొనసాగిన ప్రత్యేక తరగతుల తనిఖీలు లేనేలేవు. గ్రాండ్ టెస్టుల జాడ లేదు. సబ్జెక్టు టీచర్లను పర్యవేక్షించాల్సి న ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను నియంత్రించలేని పరిస్థితి బడుల్లో నెలకొంది. బ్లాక్ మేయిల్ రాజకీయాలకు దిగే పరిస్థితులు ఉండడంతో చాలా మంది ప్రదానోపాధ్యాయులు చూసీచూడనట్లుగా ఉన్నారనే ఆరోపణలు ఉన్నవి. కనీసం ఎఫ్ఏ, లక్ష్యలో పేర్కొన్న స్లిప్ టెస్టులు, గ్రాండ్ టెస్టులను సంబంధిత ఉపాధ్యాయులతో నిర్వహించేలా చర్యలు తీసుకోవడంలో అటు ప్రదానోపాధ్యాయులు, ఇటు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, ఫైనల్‌గా విద్యాశాఖాధికారులు విఫలమైనారు. వీటి పరంగా తనిఖీలు ఉంటే..ఇంకా ఫలితాలు మెరుగయ్యే అవకాశం ఉండేదని పేర్కొంటున్నారు. ఏదిఏమైనప్పటికీ కర్ణుడి చావుకి కారణాలు అనేకం అన్నట్లు..ఫలితాలు వెనుకబడిపోవడానికి అనేకమైన కారణాల పరంగా రానున్న విద్యాసంవత్సరంలోనైనా తగు చర్యలు తీసుకుంటారో.. లేదో..వేచిచూడాల్సి ందే..

**జిల్లాలో ఉత్తీర్ణత సాధించిన వారి వివరాలు..**

| మండలం | హాజరైనవారు | పాసు | ఫెయిల్ |
|---|---|---|---|
| చెన్నరావుపేట | 369 | 334 | 35 |
| దుగ్గొండి | 337 | 323 | 14 |
| గీసుగొండ | 619 | 574 | 45 |
| ఖానాపుర్ | 350 | 323 | 27 |
| ఖిలావరంగల్ | 1552 | 1389 | 163 |
| నల్లబెల్లి | 392 | 369 | 23 |
| నర్సంపేట | 974 | 926 | 48 |
| నెక్కొండ | 487 | 444 | 43 |
| పర్వతగిరి | 475 | 436 | 39 |
| రాయపర్తి | 450 | 382 | 68 |
| సంగెం | 423 | 397 | 68 |
| వరంగల్ | 2487 | 2310 | 177 |
| వర్ధన్నపేట | 530 | 501 | 29 |
| మొత్తం | 9,445 | 8,708 | 737 |

# స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

**-రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



పార్లమెంట్ ఎన్నికలను కేంద్ర ఎన్నిక సంఘం మార్గదర్శకాల మేరకు స్వేచ్ఛాయుత, ప్రశాంత పాదర్శక వాతావరణంలో నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని 15 వరంగల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం వరంగల్ కలెక్టర్ సమావేశ మందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 15 వరంగల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గ పోటి చేసే అభ్యర్థులు పేర్లు ఖరారైనాయని, వారికి గుర్తులు కూడా కేటాయించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో వరంగల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి 58 మంది అభ్యర్థులు నామి నేషన్ వేయగా 48 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించగా ఆరు గురు అభ్యర్థులు నామినేషన్ ఉపసంహారించుకోగా పోటీలో 42మంది ఎన్నికల బరిలో ఉన్నారని, వారికి ఎన్నికల పోటీ చేసే గుర్తులను కూడా కేటా యించడం జరిగిందన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం గల 1900 పోలింగ్ కేంద్రాలకు ప్రతి పోలింగ్ కేంద్రానికి మూడు ఈవీఎంల చొప్పున ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# ఉన్నత చదువుల చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం

**- వంశీ ఫౌండేషన్, ఫౌండర్ మురళీధర్ రెడ్డి 3,50,000 రూపాయలు అందజేత**

*వరంగల్ కలెక్టరేట్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:*



ఉన్నత చదువులు చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు వంశి ఫౌండేషన్ తరపున ఫౌండర్ మురళీధర్ రెడ్డి మంగళవారం అనుగు రామ్ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డిలకు మూడు లక్షల యాభై వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేవారు. వరంగల్‌కు చెందిన ఇద్దరు వల పిల్లలు రామ్ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డిలు చదువుకునే సమయంలోనే తండ్రి ఒక ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అచేతన స్థితిలో ఉండిపోయాడు. తన ఇద్దరు కొడుకులు ఉన్నత చదువులు చదవాలని అనే కోరిక తండ్రికి ఉండేది. దానిని స్పూర్తిగా తీసుకున్న కొడుకులు ఉన్నత చదువులు చదవాలని అనే కోరిక తండ్రికి ఉండేది. దానిని స్పూర్తిగా తీసుకున్న కొడుకులు రామ్‌రెడ్డి వరంగల్ నీటి కళాశాలలో లక్ష్మణ్ రెడ్డి కేరళలో ఒక యూనివర్సిటీలో ఉననత చదువులు చదువుకుంటున్నారు. కానీ వాళ్ల ఆర్థిక పరిస్థితులు చాలా ఇబ్బందిగా ఉందని తెలుసుకున్న మురళీధర్ రెడ్డి తన కొడుకు పేరు మీద నడుస్తున్న వంశీ ఫౌండేషన్ తరపున ఇద్దరికీ మూడున్నర లక్షల రూపాయలు ఆర్థిక సాయం చెక్‌ను అందజేశారు. మడికొండలోని తమ సాఫ్ట్వేర్ కంపెనీ వద్ద ఈ చెక్కును వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కో ఫౌండర్స్ వంశీధర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రామ్ రెడ్డిపాల్గొన్నారు.

# జన జాతరకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

*పరకాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్ల రేగొండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన జనజాతర భారీ బహిరంగ సభకు పరకాల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు ఇంచార్జి కందుకూరి విద్యాసాగర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల భారీ ఎత్తున తరలివెళ్లారు. సభకు వెళ్లే వాహనాలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పావుశెట్టి వెంకటేశ్వర్లు, బండి సదానందం, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి నేతృత్వంఠల రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని చెప్పారు. రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే జరుగుతుందని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు.

# కాలిన మామిడి తోట

### -రూ 3 లక్షల ఆస్తి నష్టం
### -సందర్శించిన జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సునీల్ కుమార్

*చిట్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడం తో చేతికొచ్చిన మామిడి తోట దగ్ధమై మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన క్యాతం రాజయ్య అనే రైతుకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. బాధిత రైతు రాజయ్య తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రైతు రాజయ్యకు కైలాపురం గ్రామ శివారు లో మూడు ఎకరాల భూమి ఉంది. అందులో గత పది ఏళ్లక్రితం మామిడి తోట నాటాడు. మామిడి తోట ఈ సీజన్ లో విరివిగా కాసింది. పంట చేతికి వచ్చే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి నిప్పంటించినట్లు బాధిత రైతు ఆరోపిస్తున్నారు. మూడు ఎకరాల విస్తీర్ణంలో 435 మామిడి చెట్లు ఉన్నట్లు చెప్పారు. ఈ ప్రమాదంలో తనకు రూ. 3 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు విలపిస్తూ చెప్పారు. సమాచారం



తెలుపుకున్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సునీల్ కుమార్ మామిడి తోటను సందర్శించి, తోట కాలిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టాన్ని అంచనా వేసి జిల్లా అధికారులకు సమర్పించడం జరుగుతుందని సునీల్ కుమార్ తెలిపారు. అలాగే కాలిపోయిన తోటకు వెంటనే నీటిని అందించాలని సూచించినట్లు చెప్పారు. కోత సమయంలో మామిడి తోట కాలిపోవడం రైతు రాజయ్య దిగ్భ్రాంతికి లోనయ్యాడు. జిల్లా అధికారులు స్పందించి తనకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతు వేడుకుంటున్నాడు.

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

### -జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి బి.కిరణ్

*మహబూబాబాద్,ఏప్రిల్30,ప్రభాతవార్త*

ఎక్సైజ్ పరిధిలోని మండలంలోని వీరారంతండా, అమనగల్, పెద్దతండా, గుండాలగడ్డతండా, సోమ్లతండాలలో దాడులు నిర్వహించినట్లు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి బి.కిరణ్ మంగళవారం తెలిపారు. ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో ఈ దాడుల్లో 78లీటర్ల నాటుసారాయి, 90కిలోల బెల్లం, 20కిలోల పటిక, 2300లీటర్ల బెల్లం పానకంలను ధ్వంసం చేసినట్లు తెలిపారు. గుడుంబా తయారికి పాల్పడిన మాలోతు రోజ, భూక్య రమేష్, తండా ఉపేంద్ర, నునావత్ శ్రీనివాస్, ఇస్లావత్ మిరాలిలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిఐలు జి.చిరంజీవి, నీరజరెడ్డి, బిక్షపతి, ఎస్సైలు మౌనిక, కిరీటి, ఎక్సైజ్ సిబ్బంది



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిబ్బందిని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి కిరణ్ అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ

### -మరొకరికి గాయాలు
### -జల్లి గ్రామంలో అలుముకున్న విషాదచాయలు

*చెన్నారావుపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరొకరికి గాయాలైన సంఘటన మండలంలో మంగళవారం తెల్లవారు జామున నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని జల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సొసైటి మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి తన తల్లి అయిన తొగరు విజయను(56) హైదరాబాద్‌కు పంపించేందుకు గాను తెల్లవారు జామునే నెక్కొండ రైల్వే స్టేషన్‌కు బయలుదేరారన్నారు. ఈ క్రమంలో అమీనాబాద్ గ్రామ సమీపంలో నర్సంపేట- నెక్కొండ ప్రధాన రహదారిపై ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం బోల్తాపడిందన్నారు. ఈ ఘటనలో విజయ తలకు బలమైన గాయాలు తగలగా తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతిచెందిందన్నారు. అలాగే చెన్నారెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. కాగా మృతురాలి సోదరుడు శ్రీనివాస్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంచనామ అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ గూడ అరుణ్ తెలిపారు.

-నాడు నక్సలైట్ల చేతులో తండ్రి హతం...

కాగా చెన్నారెడ్డి తండ్రి తొగరు గోవర్ధన్‌రెడ్డి నాటి రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో ముఖ్య నాయకుడిగా ఉండి క్రియాశీలక పాత్ర పోశించేవారు. సుమారు 30 సంవత్సరాల క్రితం గోవర్ధన్‌రెడ్డిని నక్సలైట్ల చేతులో హతమయ్యారు. కాగా అప్పట్లో చెన్నారెడ్డి సుమారు మూడు సంవత్సరాల





వయసు కలిగి ఉన్నాడన్నారు.

-గ్రామంలో విషాదచాయలు....

తొగరు విజయ అకాల మరణంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. బాల్యంలోనే తండ్రి చనిపోగా నేడు తల్లి ఇలా రోడ్డు ప్రమాదంలో మరణించడంతో కొడుకు చెన్నారెడ్డి కన్నీరు మున్నీరుగా విలపించారు. తండ్రి లేకున్నా తనకు అన్నింటా తల్లే తోడుగా అండదండగా ఉంటుందని భావించిన చెన్నారెడ్డి తల్లి ఇలా చనిపోవడంతో కుటుంబంతో పాటు గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి. మృతివిషయం తెలుసుకున్న గ్రామస్తులు, బంధువులు, కార్యకర్తలు ఆమె మృతిపట్ల విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

-ఎమ్మెల్యే దొంతి పరామర్శ....

కాగా విషయం తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జల్లి గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# సక్రమ విధి నిర్వహణ ద్వారానే గుర్తింపు

*గూడూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ సక్రమంగా విధులు నిర్వహించినపుడే తగిన గుర్తింపు లభిస్తుందని మానుకోట జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ అంబరీష అన్నారు. మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సిలో ఆప్తాల్మిక్ అధికారిగా పని చేస్తున్న ఆర్ ప్రకాషం పదవీ విరమణ వీడ్కోలు సందర్భంగా ఆ పిహెచ్‌సి ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రకాషం దంపతులను శాలువాలు, పూలమాలలతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. వైద్యఆరోగ్యశాఖ ఉద్యోగులు అంకితబావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు తమ సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఐఓ విజయ్‌కుమార్, పిఓ సుధీర్‌రెడ్డి, మురళీధర్, టిఎన్‌జిఓ అధ్యక్షుడు శ్రీనివాస్, వైద్యాధికారి యమున, సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# పోగోట్టు కున్న సెల్ ఫోన్ అందజేత

*గంగారం ఏప్రిల్ 30 ప్రభాతవార్త*




మండలంలోని బావురుగొండ గ్రామానికి చెందిన ముడిగ భిక్షపతి తన ఆన్‌రైడ్ ఫోన్ పోయిందని గంగారం పోలీసు స్టేషన్‌లో ధరఖాస్తు చేయగా ఎస్సై రవికుమార్ అట్టి ఫోన్ ను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి భిక్షపతికి అప్పగించారు.

# మృతుడి కుటుంబానికి చేయూత..

*గణపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో గత రెండు రోజులతో రోడ్డు ప్రమాదంలో మరణించిన కొలెపాక రాజు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులు కొలెపాక శంకర్ కు 25 కేజీల బియ్యం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయాన్ని అందించిన ఇంజపెల్లి సందీప్ కు అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ సీనియర్ నాయకులు కట్ల శంకరయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ ఇంజపెల్లి రవికుమార్, చిలువేరు దయాకర్ మంద మహేష్ ఎండి సైదు, ఎండి మౌలా పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలి చేతికి దిగిన గుణపం

### -భూపాలపల్లి ఆసుపత్రికి తరలింపు
### -పరామర్శించిన డిఆర్‌డిఓ పల్లికొండ నరేష్

*మల్హర్‌రావు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త*



మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో మంగళవారం ఊర చెరువు లో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పని నిర్వహిస్తుండగా విజయగిరి జయ లను ఉపాధి హామీ కూలీ చేతిలో గునపం దిగడం తో ఆమె తీవ్రంగా గాయపడడం జరిగింది. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం గాయపడిన జయను భూపాలపల్లికి తరలించడం జరిగింది. విషయం తెలుసుకున్న జయశంకర్ భూపాలపల్లి డిఆర్డిఓ పల్లికొండ నరేష్ స్పందించి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితురాలును పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.

# మతోన్మాద గుండాలను అరెస్ట్ చేయాలి

## ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్

*కాటారం, ఏప్రిల్ 30,ప్రభాతవార్త*

కేయూలో "సమూహ" కు చెందిన కవులు, రచయితలపై దాడి చేసిన ఎబివిపి మతోన్మాద గుండాలను అరెస్ట్ చేయాలి. ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం కాటారంలో మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో ఆదివారం"సమూహ" కు చెందిన కవులు, రచయితలు కళాకారులపై ఎబివిపి కి చెందిన గుండాలు పోలీస్ సమక్షంలోనే భౌతిక దాడికి పాల్పడ్డారు. ఈ అమానుష దాడులను ఉత్తర తెలంగాణ మాల మహానాడు తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో సెక్యులర్ రైటర్స్ ఫోరం సముహ ఆధ్వర్యంలో కవులు, కలాకారులు, రచయితలు లౌకిక తత్వం-సాహిత్యం అనే అంశంపై సెనేట్ హాల్ లో సదస్సు నిర్వహిస్తుంటే ఎబివిపి కి చెందిన వారు లోపలికి వెళ్లి సభా వేదికపై ఏర్పాటు చేసిన బ్యానర్ ను చింపి సభను రచయితల ప్రసంగాలను అడ్డుకొన్నారని అన్నారు. కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ కాత్యాయిని, సెంట్రల్ యూనివర్సిటికి చెందిన యువ రచయిత డాక్టర్ పసునూరి రవీందర్, నరేష్ కుమార్ సూఫీని, మెర్సీ మార్గరేట్ తదితరులను అసభ్య పదజాలంతో దూషిస్తూ, భౌతిక దాడికి పాల్పడ్డారని అన్నారు. అంతే కాకుండా అక్కడి మహిళా రచయితలపై అనుచితంగా వ్యవహరించారని, ఇది పూర్తిగా భావ ప్రకటన స్వేచ్ఛపై, ప్రజాస్వామ్య హక్కులపై జరిగిన దాడిగా ఈ లాంటి దాడులు స్వేచ్ఛా, స్వాతంత్రాలకు పూర్తిగా వ్యతిరేకమైనవని అన్నారు. యూనివర్సిటిలో భిన్న దృక్పథాలపై, ఆలోచనలపై, భావజాలంపై స్వేచ్ఛాయుత చర్చలు జరపడం సహజ సిద్ధ మైనదని అన్నారు. దేశంలో వివిధ మతాలకు, కులాలకు, జాతులకు, తెగలకు చెందిన వారు అనాదిగా కలిసిమెలిసి జీవిస ్తున్నారని, అలా సోదరి సోదరులుగా జీవిస్తున్న వివిధ వర్గాల ప్రజల మధ్య లౌకిక, ప్రజాస్వామిక వాతావరణాన్ని దెబ్బతీయటమే ధ్యేయంగా ఎబివిపి, ఆర్ఎస్ఎస్ సంస్థలు వ్య వహరిస్తున్నాయని ఆరోపిం చారు. విశ్వవిద్యాలయాల్లో ప్రశాంత మైన అకాడమిక్ వాతా వరనాన్ని, భావ ప్రకటనా స్వేచ్ఛను ధ్వంసం చేసే విధంగా విద్యార్థులు, కవులు, రచయితలపై దాడులకు పూనుకుంటున్న ఎబివిపి చర్యలను విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు,అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని కిరణ్ పేర్కొన్నారు. నేటి రాజ్యాంగాన్ని మార్చి, కాలం చెల్లిన మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావాలని చూస్తున్న బిజెపికి అనుబందంగా పనిచేస్తున్న ఎబివిపి కుట్రపూరిత చర్యలను ముక్త కంఠంతో ఖండించాలని అన్ని వర్గాల ప్రజలను, కార్మిక వర్గాలను విద్యార్థులను, యువతను పీక కిరణ్ కోరారు.



# 10 ఫలితాల్లో ఎంజీఎం పాఠశాల విద్యార్థుల ప్రతిభ

## -10/10 జిపిఏ సాధించిన కీర్తన

*గణపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో చెల్పూర్ ఎంజీఎం పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపించారు. పాఠశాలలో మొత్తం 30 మంది విద్యార్థులకు గాను 10/10 జిపిఎ, జి. సాయి కీర్తన 9.8/10 జిపిఎ, జి. శివప్రసాద్, ఎస్.పూజిత, బి.వర్షిత 9.7/10 జిపిఎ, జె. స్పందన, సి.హెచ్. అక్షయ 9.0/10 జిపిఎ పైన 19 మంది విద్యార్థులు సాధించి జిల్లాలో అగ్రశ్రేణి సంస్థగా ఎంజీఎం హై స్కూల్ ను నిలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్టాడుతూ ఇంతటి అద్భుతమైన ఫలితాలు మా విద్యార్థులు సాధించడానికి కారణం వారి క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమ, అంకితభావం కలిగిన సమర్థులైన ఉపాధ్యాయులచే బోధన ఎప్పటికి వెన్నంటి ఉండే తల్లిదండ్రుల ప్రోత్సాహం, సకల సౌకర్యాలు వారికి అందించడం వల్ల జిల్లాలో మహోన్నత ఫలితాలు సాధించడం వల్ల జిల్లాలో మహోన్నత ఫలితాలు సాధించడం జరిగిందని హర్షం వ్యక్తం చేస్తూ, పుష్పగుచ్ఛంతో విద్యార్థులను అభినందిస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

## -అంబులెన్స్‌లో మరొకరిని వరంగల్‌కు తరలింపు


## -తాడ్వాయి సమీపంలో జరిగిన దుర్ఘటన

## -బైక్‌ను ఢీ కొట్టిన ఇసుక లారీతో ఘోర ప్రమాదం

*మేడారం, ప్రభాతవార్త :*

తాడ్వాయి సమీపంలో హైవే రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడిక్కడే దుర్మరణం పాలయ్యారు. మరోకరికి సీరియస్‌గా ఉండగా పోలీసులు అంబులెన్స్ హాయంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. ఇసుక లారీలు వేగంగా వెళ్ళడంతో ఎదురుగా వచ్చే బైక్‌ను ఢీ కొట్టాయి. బైక్‌పై వెళ్తున్న ముగ్గురిలో ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాలతో అక్కడిక్కడే దుర్మరణం చెందారు. మరొకరు సీరియస్‌గా ఉండి స్పృహ కోల్పోయారు. వాహనాలలో వెళ్తున్న వ్యక్తులు చూసి తాడ్వాయి పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలియగానే తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తన బలగాలతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే ఇద్దరు చనిపోయి ఉండగా మరొకరు కొండ ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నారు. వాహనం ద్వారా క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. మృతిచెందిన వారి వద్ద ఆధారాలు చూడగా వాజేడు మండలానికి చెందిన వారుగా అనుమానాలు వ్యక్తం చేశారు. ఇసుక లారీల వేగానికి అడ్డూ అదుపు లేకుండా పోతుందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. వాజేడు నుంచి హన్మకొండ వైపు వెళ్తున్న మోటార్ బైక్ వ్యక్తులను ఇసుక లారీ వేగంగా వచ్చి ఢీ కొనడంతో ఈ దుర్ఘటన జరిగిందని హన్మకొండ నుంచి మంగపేట వైపుగా వెళ్తున్న ప్రయాణికులు చూడడంతో సంఘటన స్థలం దగ్గర ఆగి పరిశీలించినట్లు తెలిపారు. అయినప్పటికి పగలేకాకుండా రాత్రి సమయాల్లో సైతం ఇసుక లారీలు వేగంగా వెళ్లడం మూలంగా ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసుల దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ రోజు ఉదయం కూడా తాడ్వాయి సమీపంలో మోటారు బైక్‌పై వెళ్తున్న వ్యక్తి కింద పడి ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఇప్పటికైనా ఇసుక లారీల వేగాన్ని అదుపు చేసినట్లు అయితే ప్రతి రోజు జరిగే ప్రాణాంతకమైన ప్రమాదాలను నివారించవచ్చునని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాడ్వాయి నుంచి పస్ర మధ్యలో చిన్నబోయిన పల్లి, తాడ్వాయి మధ్యలో ప్రతి రోజు ఏదో ఒక సంఘటన వాహనాలు ఢీ కొని ప్రయాణికులు మృత్యువాత పడుతున్నారని తెలిపారు.








# పది ఫలితాల్లో గిరిజన గురుకులంలో 99 శాతం ఉత్తీర్ణత

*కాటారం, ఏప్రిల్ 30,ప్రభాతవార్త*

మంగళవారం ప్రకటించిన పది పరీక్ష ఫలితాలతో గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలోని 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. పరీక్షలకు 76 మంది విద్యార్థులు హాజరవ్వగా 75 మంది ఉత్తీర్ణులవ్వగా, 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు, 22 మంది విద్యార్థులు "ఏ" గ్రేడులు వచ్చినట్లు, 24 మంది విద్యార్థులకు సబ్జెక్టులలో 10 గ్రేడు పాయింట్స్ తో సత్తాచాటగా, బి. భగవాన్ అనే విద్యార్థి 9.7 జి.పి.ఏ. సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులని, ఉపాధ్యాయులని ప్రిన్సిపాల్ జె.కె. బుచ్చయ్య, వైస్ ప్రిన్సిపాల్ లు హెచ్. రాజేందర్, సిరిసిల్ల శ్రీనివాస్ అభినందించారు.



# టెన్త్ మండల టాపర్ గా కే అంజన

*చిట్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*



పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని కొత్తూరి అంజన 10 జిపిఏ సాధించి మండల టాపర్ గా నిలిచారు. పాఠశాల నుండి 40 విద్యార్థినీలు పరీక్షకు హాజరై 40 విద్యార్థిని ఉత్తీర్ణత సాధించి, వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ సుమలత తెలిపారు. ఈ సందర్భంగా మండల టాపర్ గా నిలిచిన విద్యార్థిని కొత్తూరి అంజనను అభినందించారు. మండల సెకండ్ టాపర్ లు గా సాంఘీక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని సంజన, శ్రీ వివేకానంద ఒడితల హై స్కూల్ విద్యార్థి ప్రణీత్‌లు 9.8 మార్కులు సాధించి సెకండ్ టాపర్లుగా నిలిచారు. ఈ మేరకు ప్రిన్సిపల్, కరస్పాండెంట్‌లు గోల్కొండ బిక్షపతి, సతీష్ లు విద్యార్థులను అభినందించారు. రెండు పాఠశాలలు వంద ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు.

# కాంగ్రెస్ సభకు తరలిన నాయకులు

*ఆత్మకూరు,ఏప్రిల్,30ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన రేగొండ సిఎం రేవంత్‌రెడ్డి సభకు మంగళవారం ఆత్మకూరు మండల కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. గూడెప్పాడ్ సెంటర్ నుండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కమలపురం రమేష అధ్యర్యంలో నాయకులు,కార్యకర్తలు తరలివెళ్లారు.



## విద్యార్థినీలు ఉన్నత లక్ష్యాలతో ఎదగాలి

### కనిష్క మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వెంకట్ గౌడ్




హసన్ పర్తి ప్రభాతవార్త:
విద్యార్థినీలు ఉన్నత లక్ష్యాలతో ఎదిగినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని కనిష్క మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వెంకట్ గౌడ్ అన్నారు. మండలంలోని రామారం ఎంటీఆర్ గార్డెన్‌లో మంగళవారం డిగ్రీ కళాశాల విద్యార్థినీల వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డిగ్రీలో అత్యంత ప్రతిభకనబర్చిన విద్యార్థినీలకు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ప్రతిభకనబర్చిన విద్యార్థులు తమ అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. డిగ్రీ పూర్తి అయిన వెంటనే వివాహం చేసుకోకుండా గొప్ప లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధనకు కృషి చేసి ఇదే కలహాలకు ముఖ్యఅతిధిగా వచ్చి కళాశాల గొప్పతనాన్ని చాటాలన్నారు. అనంతరం విద్యార్థినీలు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ చీర్ల రమేష్ రెడ్డి, ఎం.గోవర్ధన్, కళాశాల భోధన భోధనేతర సిబ్బంది, విద్యార్థీనీలు పాల్గొన్నారు.

## పొన్నం యువసేన ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ




ఎల్కతుర్తి ప్రభాతవార్త:
ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామంలో మంగళవారం బిట్ల కుమారస్వామి తల్లి అయిన బీట్ల కనకమ్మ మరణించడంతో వారి మృతదేహానికి పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. ఎల్కతుర్తి మండలంలోని ప్రతి నిరుపేదల కుటుంబాలకు సహాయం చేయడానికి పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ కోఆప్షన్ మెంబర్ అత్తర్ అలీ, మండల ఓబీసీ మండల అధ్యక్షులు గొడిశాల నరేష్ గౌడ్, మండల మాజీ యూత్ అధ్యక్షులు అంబాల స్వామి, ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు చిలుముల వినోద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాకు రమేష్ పాల్గొన్నారు.

## దేవుడి పేరుతో ఓట్లు అడుగుతున్నారు: మంత్రి పొన్నం

### రామరాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం: ఎంపీ అభ్యర్థి వెలిశాల

### వైస్ ఎంపీపీ ఏడ్రా కాంగ్రెస్‌లో చేరిక



భీమదేవరపల్లి ప్రభాతవార్త:
అభివృద్ధిని మరిచిబుద్ధిలేని దేవుని పేరుతో ఓట్లు అడుగుతున్నారని మంత్రి పొన్నం అన్నారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ సమావేశానికి ముఖ్యఅతిధులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బీజేపీకి ఓటేస్తే దున్నపోతుకు గడ్డివేసి బర్రెకు పాలు పిండడమేనని, అభివృద్ధి జరగదని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి కాంగ్రెస్ అభ్యర్థికే ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం భీమదేవరపల్లి వైస్ ఎంపీపీ మాడుగుల ఎడ్రా 20 మంది అనుచరులతో పాటు మైనార్టీ సెల్ నాయకులు తక్కిల్ పాషా కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, మాజీ ఎంపీపీ కోడూరి సరోజన, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేతిరి లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్ గుప్తా, కొలుగూరి రాజు, ఊస కోయిల ప్రకాష్, ఆదరి రవీందర్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచంపల్లి రాజిరెడ్డి, కొడకండ్ల సుదర్శన్, డబ్బా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపుకై కృషి చేస్తాం : ఎమ్మార్పీఎస్



భీమదేవరపల్లి ప్రభాతవార్త:
రాష్ట్రంలో బీజేపీ అభ్యర్థుల గెలుపుపై కృషి చేస్తామని హుస్నాబాద్ నియోజకవర్గం ఇన్చార్జ్, ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్ల వెంకటస్వామి అన్నారు. మంళవారం వంగర గ్రామంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కి మద్దతుగా ఇంటింటి ప్రచారంలో భాగంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బీజేపీ అభ్యర్థికి మద్దతు తెలుపుతూ గెలుపుకై కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బెజ్జంకి అనిల్, భీమదేవరపల్లి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సురేష్, నాగిన్ల చందర్, నక్క సునీల్, గజ్జల శ్రీనివాస్, గజ్జల రవి, గజ్జల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాన్ని విడిచి ప్రజా సేవ కోసం రాజకీయంలోకి వచ్చా

### ఆశీర్వదించండి..ఐనవోలు మండలాన్ని దత్తత తీసుకుంటా

### వరంగల్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య

ఐనవోలు,ఏప్రిల్30,ప్రభాతవార్త:
ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి ప్రజలకు సేవ చేయడం కోసం రాజకీయాల్లోకి వచ్చానని నిండు మనసుతో ఆశీర్వదించాలని వరంగల్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య కోరారు.మంగళవారం మండల కేంద్రానికి సమీపంలో గల మల్లికార్జున గార్డెన్‌లో కాంగ్రెస్ మండల బూత్ ఇంచార్జీల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావులతో కలిసి ఎంపీ అభ్యర్థి కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.గడిచిన పదేళ్లలో వర్ధన్నపేటకి అరూరి రమేష్ చేసిందేమి లేదని విమర్శించారు.వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి కనీస వసతులు కల్పించకుండా ప్రతి మండలానికి ఒక గెస్ట్‌హౌస్‌ను నిర్మించుకున్నారని ఘాటుగా విమర్శించారు.ఆస్తుల కోసమో లేక రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి సంపాదించుకోవడానికో రాజకీయల్లోకి రాలేదని ప్రజా సేవ చేయడానికి వచ్చానన్నారు. ముందుగా ఎమ్మెల్యే 4కడియం శ్రీహరి మా47ట్లాడుతూ 2016 సంవత్సరంలో ఐనవోలు మండలం ఏర్పాటు తర్వాత దత్తత తీసుకొని అన్ని విధాల అభివృద్ది చేశానని గుర్తు చేశారు.కస్తూర్బాగాంధీ పాఠశాల ఏ.ర్పాటుతో పాటు వ7ల్లన్న ఆలయ అభివృద్ధికి కృషి చేశానన్నారు.కేజీబివి పాఠశాలను డిగ్రీ కళాశాలగా అభివృద్ధి చేస్తానన్నారు.అరూరి రమేష్ ప్రతి మండలానికి గెస్ట్‌హౌస్ నిర్మించుకుని భూకబ్జాలు చేశారని విమర్శించారు.వందల ఎకరాల భూకబ్జాలకు పాల్పడి ఇప్పుడు మళ్లీ బిజెపి అభ్యర్థిగా అరూరి రమేష్ వస్తున్నారని ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు.అనంతరం వివిధ గ్రామాల నుండి దాదాపు 100మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సమావేశంలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త కుందూరి వెంకట్‌రెడ్డి, పిసిసి ప్రతినిధి బండి సుధాకర్,నియోజకవర్గ ప్రతినిధి నిమ్మాని శేఖర్‌రావు,ఎంపీపీ మార్నేని మధుమతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజిరెడ్డి,తిరుపతి,కృష్ణరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్, మండల నాయకులు బుచ్చిరెడ్డి, చిరంజీవి, వెంకటేశ్వర్‌రావు, రాకేష్‌రెడ్డి, జెట్టబోయిన రాజు, సాంబయ్య, కొత్తూరి సునీల్,యాకర సాంబయ్య, బొల్లెపల్లి మధుగౌడ్, చందర్‌రెడ్డి, మునిగాల సమ్మయ్య, బుర్ర రాజశేఖర్, ఎంపీటీసీ కల్పన, మాజీ సర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## పదవీ విరమణ చేసిన బోధనేతర సిబ్బందికి అభినందనలు



ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :
పదవీ విరమణ చేసిన విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగినిలను విశ్వవిద్యాలయ బోధనేతర గెజిటెడ్, నాన్‌టీచింగ్, నాల్గవ తరగతి మహిళా ఉద్యోగులందరూ అతిథి గృహంలో శాలువా, జ్ఞాపిక, బోకేలతో సన్మానించారు. సన్మానం పొందిన వారిలో పరీక్షల విభాగ సూపరింటెండెంట్ ఆర్.అరుణకుమారి, యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జూనియర్ అసిస్టెంట్ పి.నీలా, రిజిస్ట్రార్ పేశి చెందిన కామాటీ సుగుణ, డీన్ కాలేజి డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఆఫీస్‌కు చెందిన కామాటి కమలమ్మ ఉన్నారు. కార్యక్రమంలో బోధనేతర మహిళా ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

## సోషియాలజీ సోషల్ వర్క్ విభాగంలో అనిల్‌కు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :



కేయూ సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగం నుంచి సోషల్ వర్క్‌లో డెవలప్మెంట్ అండ్ అండర్ డెవలప్మెంట్ ఎమాంగ్ డిఫరెంట్ షెడ్యూల్డ క్యాస్ట్ ఇన్ తెలంగాణ స్టేట్ ఎ స్టడీ అనే అంశంపై కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను మేర్జ అనిల్ పీహెచ్‌డీ పట్టా పొందారు. కేయూ నుంచి సోషల్ వర్క్‌లో యుజీసీ నెట్-జెఆర్ఎఫ్ సాధించిన ఏకైక విధ్యార్థి అనిల్ కావడం గమనార్హం. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలిగొండ గ్రామానికిచెందిన అనిల్ తల్లిదండ్రులు అంజయ్య-భారతమ్మ దినసరి కూలీలుగా పనిచేస్తూ డాక్టర్ అనిల్‌ను ఉన్నత చదువులు చదివించారు. డా.మేర్జ అనిల్ పలు జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో పరిశోధనా పత్రాలు సమర్పించారు. వివిధ సామాజిక అంశాలపై వివిధ వార్తాపత్రికల్లో 60కిపైగా ఎడిటోరియల్స్ రాశారు. ఈసందర్భంగా డా.అనిల్‌ను వీసీ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ప్రొ.మల్లారెడ్డితోపాటు పలువురు పాలనాధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఆర్టీసి వరంగల్ టూ డిపోలో దొమ్మాటి రవీందర్ పదవీ విరమణ

ప్రభాతవార్త- బాలసముద్రం:
వరంగల్ టూ డిపోలో దొమ్మాటి రవీందర్ డిసిఈ, టిఐత్రీగా మంగళవారం పదవీవిమరణ పొందారు. ఆయన ఆర్టీసిలో 36 సంవత్సరంలో సర్వీసు చేశారు. పదవి విరమణ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డిపో మేనేజర్ శ్రీజ సురేష్ మాట్లాడుతూ రవీందర్ ఆర్టీసికి చేసిన సేవలు ఎప్పటికి మరువలేమని ప్రతి ఒక్కరు ఆర్టీసికి సేవా దృక్పథకంతో పనిచేసి ఆర్టీసిని లాభాల బాటలో తీసుకురావడానికి కృషి చేయాలని అదేవిధంగా లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషిచేసి డిపోకు మంచి పేరు తేవాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న, ఎమ్ఎఫ్ అమల, ఎస్‌టిఐ ఏపీ కుమార్‌లతో పాటు ఏడీసీలు ఆఫీస్ సిబ్బంది సెక్యరిటీ సిబ్బంది కండక్టర్లు డ్రైవర్లు గ్యారేజ్ సిబ్బందితో పాటు కార్మిక నాయకులు పాల్గొన్నారు.




# టీఎన్జీవోస్ యూనియన్ ఉద్యోగుల రక్తదానం

### ఉద్యోగులను అభినందించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

### రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

### టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు

### టీఎన్జీవోస్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య





**ములుగు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ఓటరు అవగాహన మరియు ఓటరు భాగస్వామ్యం 2024 సదస్సులో భాగంగా ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షుడి పోలు రాజు ఆధ్వర్యంలో మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంను ప్రారంభించారు. ములుగు జిల్లాలోని టీఎన్జీఓస్ 70 మంది పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇంత పెద్ద ఎత్తున రక్తదానం శిభిరంలో పాల్గొన్న టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, కార్యదర్శి మేడి చైతన్య, కోశాధికారి భూక్యా లాలు నాయక్, యూనియన్ సభ్యులను కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. ఈ సందర్భంగా పోలు రాజు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల తలసేమియా వ్యాధిగ్రస్తుల ప్రాణాలను నిలబెట్టగలుగుతామని తెలిపారు. అందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా సమాజం శ్రేయస్సు కోసం రక్తదానం ఇచ్చేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరున రాజు కృతజ్ఞతలు తెలిపారు.

# రక్తదాన శిభిరాన్ని ప్రారంభించిన డీఆర్డీఓ

### రక్తదానం ప్రాణదానంతో సమానం

### డీఆర్డీఓ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్



**ములుగు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** రక్తదానం చేయడం అనేది ప్రాణదానంతో సమానమని ములుగు డీఆర్డీవో శ్రీనివాస్ కుమార్ అన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సౌజన్యంతో రక్తం దానం శిభిరం కార్యక్రమం జరిగింది. ఈ రక్తదానం శిభిరం కార్యక్రమాన్ని ములుగు డీఆర్డీఓ శ్రీనివాస్ కుమార్ రిబ్బున్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రతి ఒక్కరు చేయవచ్చుని, రక్తదానం చేస్తే ఒకరి ప్రాణం పోసిన వారమవుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ వెంకటనారాయణ, ఎంపీడీఓ రామకృష్ణ, ఏపీఓ సునీత, రాజు, రక్తదాతలు, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించిన డా.రవీందర్

### గర్భిణీలకు పండ్లు పంపిణీ

**ములుగు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని మదనపల్లి గ్రామంలో డా. పోరిక రవీందర్ నాయక్ గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రైవేటు హాస్పిటల్‌కు పోవద్దని, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి కాన్పులు చేయించుకోవాలని సూచించారు. అనంతరం 7 గురు గర్భిణీలకు పండ్లు పంపిణీ చేశారు. టిబి వ్యాధితో బాధపడుతున్న ఒక అమ్మను ఇంటికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెడిసిన్ సక్రమంగా వాడాలని ఆయన తెలుపడం జరిగింది.



# రక్తదానం చేసిన కాంట్రాక్టు ఉద్యోగులు



**ములుగు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో డీఆర్డీఏ ములుగు ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన రక్తదాన శిభిరంలో జిల్లాలోని ఉపాధి హామీ కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొని రక్తదానం చేశారు. తదనంతరం డీఆర్డీఓ శ్రీనివాస్ కుమార్ చేతుల మీదుగా పార్టిసిపేషన్ సర్టిఫికేట్ తీసుకున్నారు.

# బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని కవితక్కను గెలిపించుకోవాలి

### తెలంగాణ అభివృద్ధి కేసిఆర్‌తోనే సాధ్యం

### ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి

### గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

### ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్



**ములుగు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మహబూబాబాద్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత గెలుపుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ములుగు జడ్పీ చైర్మన్, నియోజకవర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతి అన్నారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు ఆదేశం మేరకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు, ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి భర్త గంద్రకోట సుధీర్ యాదవ్ లు పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీప గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కేసిఆర్‌తోనే సాధ్యమని, కవితక్కను గెలిపించి కేసిఆర్‌కు కానుకగా అందివ్వాలని వారు పిలుపునిచ్చారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సన్ రైజర్స్ హైస్కూల్ ప్రభంజనం

### విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ పెట్టెం రాజు

**ములుగు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** పదవ తరగతి 2024 పరీక్ష ఫలితాల్లో ములుగు జిల్లా కేంద్రంలోని సన్ రైజర్స్ హైస్కూల్ విజయ దుందుబి మోగించింది. సముద్రాల భానుతేజ 10/10 జీపీఏ, బక్క జస్వంత్ 9.8/10 జీపీఏ, జాటోత్ అజయ్ 9.7/10 జీపీఏ, కొనుకటి రవీందర్ 9.5/10 జీపీఏ, శ్యామల సిరి చందన, గజ్జి దినేష్, కె. అభినవ్‌లు నలుగురు విద్యార్థులకు 9.3/10 జీపీఏ, ఇద్దరు విద్యార్థులకు 9./10 జీపీఏ సాధించారు. వీరితో పాటు మిగతా విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించి న విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు, విద్యార్థుల తల్లిద ండ్రులు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బలుగూరి జనార్ధన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం

### పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ రావాలి

### ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్‌ను గెలిపించాలి

### ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య

**మంగపేట ఏప్రిల్30, ప్రభాతవార్త** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని, ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని, 10సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణా రాష్ట్రాన్ని దోచుకున్నారని, అప్పుల పాలు చేశారని, బిజేపీ ప్రభుత్వంలో కార్పోరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తున్నారని, వచ్చే ఎంపీ ఎన్నికల్లో బిజేపీకి 200సీట్లు కూడా రావని ఈసారి కేంద్రంలో కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ ములుగు జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య అన్నారు.మంగపేట మండలంలోని కమలాపురంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు గ్రామ కమిటీ అధ్యక్షులు బేవర సత్యనారాయణ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అధిక మెజారిటీతో గెలిపి ంచాలని సోమయ్య కోరారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రతీ పేదవారు కోరుకుంటున్నారు. ప్రతీ ఒక్కరికీ కుల, మత బేధాలు లేకుండా సమన్యాయం జరగాలి, ప్రజలు అందరికీ సంక్షేమ పధకాలు అందాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. తెలంగాణా ఇచ్చిన తల్లి సోనియమ్మ ఋణం తీర్చుకోవాలంటే స్వేచ్ఛా సమానత్వం కోసం దేశాన్ని ఏకం చేయడం కోసం రాహుల్‌గాంధీ భారత్ జూడో యాత్రతో ఎండా, వానా, చలిని తట్టుకుని మండుటెండలో, మంచు కొండల్లో నాలుగు వేల కిలో మీటర్ల పాదయాత్ర చేశారని ప్రజల కష్టాలు తెలిసిన రాహుల్‌గాంధీని దేశ ప్రజలు ప్రధానిగా చూడాలని కోరుకుంటున్నారని ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని దీనికి ప్రతీ ఒక్క కార్యకర్త సైనికుల్లా పని చేయాలని ఢిల్లీలో కాంగ్రెస్ జెండా ఎగుర వేయాలని సోమయ్య అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా పున్నారావు, జిల్లా కార్యదర్శి తూడి భగవాన్‌రెడ్డి, బీసీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శి కారుబోతుల నర్సయ్య, సీతక్క యువసేన మండల అధ్యక్షులు సిద్దాబత్తుల జగదీష్, ఐరెడ్డి సాంబశివారెడ్డి, నిమ్మల రాంబాబు, మాజీ ఎంపీటీసీ చింతా సురేష్, మేడిపల్లి వెంకటేశ్వర్లు, మేడిపల్లి శేశికుమార్, బట్టరుశెట్టి గౌతం కుమార్, మహమూద్, ఏవీఆర్ మూర్తి, సధానంధం, తోట అశోక్, నూకల రాజేష్, గాజర్ల రాజు, చింతం శ్రావణ్, మహిళా నాయకులు ఎస్‌కె పర్వీన్, పోసాని సరళారాణి, మిరియాల శైలజా, ఇనుగాల కవిత, వడ్లకొండ భాను, ఆది రేణుక పాల్గొన్నారు.



## 10 ఫలితాలలో 10/10 జిపిఏ సాధించిన జెడ్పిహెచ్ఎస్ విద్యార్థిని





మండల టాపర్‌గా నిలిచిన బింధు సాయిలత

మండల వ్యాప్తంగా 95.05 శాతం ఉత్తీర్ణత

విద్యార్థులను అభినందించిన ఎంఈవో సురేందర్

ఏటూర్‌నాగారం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: తెలంగాణ విద్యాశాఖ విడుదలచేసిన పదవతరగతి ఫలితాల్లో స్థానిక జెడ్పిహెహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థినీ శ్రీరామ్ బింధు సాయిలత 10/10 జిపిఎ సాధించి మండలంలోనే టాపర్‌గా నిలిచిందని మండల విద్యాశాఖ అధికారి అనంతుల సురేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆశ్రమ పాఠశాల (గర్ల్స్) ఏకె ఘన్‌పూర్‌కు చెందిన ఎం. మధు ప్రియ 9.7 మరియు మరియు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థిని పెండ్యాల చైత్ర 9.7 జిపిఎ సాధించారని ఆయన తెలిపారు. పధి ఫలితాల్లో ఏటూర్‌నాగారం మండల వ్యాప్తంగా 95.05 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 365 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు రాయగా, అందులో 19 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు ఎంఈవో తెలిపారు. ప్రథమ, ద్వితీయ స్థానాలలో అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఏటూర్‌నాగారం మండల వ్యాప్తంగా విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి తగు మార్గ నిర్దేశం చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## సంరక్ష హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు

ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



పోచమ్మ మైదాన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



వరంగల్ నగరం దేశాయిపేటలోని సికెఎం కాలేజీ సమీపంలో సంరక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో స్థానిక కార్పొరేటర్ కావేటి కవిత రాజు సంరక్ష హాస్పిటల్ డైరెక్టర్ ప్రముఖ డయాబెటిస్ స్పెషలిస్ట్ సీనియర్ ఫిజిషియన్ డాక్టర్ అజిత్ మహమ్మద్ పాల్గొన్నారు. సంరక్ష హాస్పిటల్ ఉచిత వైద్య సేవలు, ఆరోగ్యశ్రీ వైద్యసేవలు హాస్పిటల్ వైద్య సేవలు బాగున్నాయని కార్పొరేటర్ కవిత కొనియాడారు.

ముఖ్యంగా పిల్లలకు వడదెబ్బ తగలకుండా చూసుకోవాలని, వరంగల్ ప్రజలు సంరక్ష హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజం కోసం, షుగర్ వ్యాధి పట్ల జాగ్రత్త వహించాలన్నారు. షుగర్ వ్యాధి నియంత్రణలో ఉండేలా చూసుకోవాలన్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లు వలన సరైన వ్యాయామం లేకపోవడం వల్ల షుగర్ వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందని, ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, షుగర్ టెస్ట్ రెగ్యులర్‌గా చేయించుకోవాలని కార్పొరేటర్ కవిత సూచించారు. ఈ క్యాంపులో 87 మందికి ఉచితంగా రక్త పరీక్షలు, వైద్య సేవలు అందించారు. అందులో 28 మందికి మధుమేహం, రక్తపోటు (కొత్తవి, పాతవి) గుర్తించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంరక్ష హాస్పిటల్ సిబ్బంది రవి కిరణ్, సురేష్, సృజన్, సారిక, రమాదేవి, సుమలత, రజిత, రమేష్ తదితరులు పాల్గొని వైద్యశిబిరంలో సేవలందించారు. సంరక్ష హాస్పిటల్ వారిచే వరంగల్‌లో 23 చోట్ల వేర్వేరు తేదీల్లో ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపుల జరుగుతున్నాయని తెలిపారు.

## బలరామ్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

భద్రాచలం నియోజకవర్గంలో భారీ మెజార్టీయే లక్ష్యంగా పని చేయండి

కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య

వాజేడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలరామ్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వాజేడు మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం పత్రికేయుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంను ఏర్పాటు చేసుకున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలో భాగంగా నాలుగు గ్యారెంటీలను ఇప్పటికే అమలు చేశామని, పార్లమెంట్ ఎన్నికల అనంతరం మిగిలిన రెండు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. దేశంలో మోడీ చేసింది ఏమీ లేదని, మతాల మధ్య చిచ్చు పెట్టి మూడవ సారికూడా గెలవాని ప్రయత్నాలు చేస్తున్నారని ఈ సారి మోడీ గెలుపు సాధ్యం కాదని ఆయన అన్నారు.రాహుల్ గాంధీ దేశ ప్రధాని అయ్యే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని, భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసం అందరూ కలిసి కట్టుగా పని చేసి భద్రాచలం నియోజకవర్గంలో బలరామ్ నాయక్‌కు అ త్యధిక మెజార్టీ ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఇందు కోసం పకడ్బంధీ ప్రణాళికతో ముందుకు సాగాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ( పజలు సుఖ శాంతులతో జీవిస్తున్నారని, ఆరు గ్యారెంటీలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను పార్టీ మారినట్లు పొదెం వీరయ్యతో తనకు ఎటువంటి తారతమ్యాలు లేవని, ఇద్దరం కలిసి భద్రాచలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, ఇప్పటికే భద్రాచలానికి కావాల్సిన కరకట్ట పనులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ద్వారా నిధులు మంజూరు చేయించామని, పనులు వేగతంగా పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులను సమన్వయం చేసుకొని నియోజకవర్గ అభివృద్ధికి అ త్యధిక నిధులను మంజూరు చేయిస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఎంపి అభ్యర్థి బలరామ్‌నాయక్ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు నల్లపు దుర్గా ప్రసాద్, నియోజకవర్గ కోఆర్డినేటర్ నున్నా రామకృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరాల రవి కుమార్, సినియర్ కాంగ్రెస్ నాయకులు రసూల్, యశోద రాంబాబు, రౌతు నర్సింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లె జనార్ధన్‌రావు, నాయకులు పూనెం రాంబాబు, మురహరి, తొంగలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్ష మార్పు ఉండదు : – కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పధవి మార్పు ఉంటుందని, గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారం పై మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య అ ధ్యక్ష పధవి మార్పు ఏమీ ఉండదని, బొల్లె జనార్ధన్‌రావు అధ్యక్షుడిగా కొనసాగుతారని, ఆయన నాయకత్వంలోనే అందరూ పని చేయాలని అన్నారు.




## సుధీర్‌కుమార్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపిలకు బుద్ధిచెప్పాలి.. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మారపల్లి సుధీర్‌కుమార్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు మంగళ వారం నియోజకవర్గంలోని పరకాల మండలం కామారెడ్డిపల్లి, అలియాబాద్, పోచారం, వెల్లంపల్లి, మల్లక్కపేట, వెంకటాపూర్, హైబోతుపల్లి, లక్ష్మీపురం, పైడిపల్లి, నాగారం గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో గ్రామాల వారిగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆకలి చావులు, ఆత్మహత్యలు పెరిగాయని చెప్పారు. ప్రజలు ఉపాధి కోసం మళ్లీ విదేశాల బాట పట్టాల్సి వచ్చిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశనికే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసిఆర్‌దన్నారు. కానీ కాంగ్రెస్ సర్కారులో పచ్చని పంటలతో కళకళలాడే భూములు బీడుగా మారాయని విమర్శించారు. పదేండ్లు అద్భుతంగా నిర్మించిన తెలంగాణను మూడు నెలల్లోనే కుప్పకూల్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌న తరిమేయాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపాలని ప్రజలను కోరారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కుల ఏదన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు రెండు ఒకటేనని ఆ పార్టీలకు ఓటు వేసి ప్రజలు మళ్లి మోసపోవద్దని సూచించారు. పదేళ్ల పాటు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి ప్రతీకగా నిలపడంతో పాటు ప్రతి కుటుంబానికి ఆర్థిక స్వావలంబన అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందని తెలిపారు. ప్రజలను ఓటు హక్కు అడిగే నైతిక హక్కు కేవలం బిఆర్ఎస్ పార్టీకే దక్కిందని అన్నారు. అమలుకు సాధ్యం కాని హామీలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు వాటి అమలులో మీనమేషాలు లెక్కిస్తోందని తెలిపారు. ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకే గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందంటూ దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. రాభోయే 10 రోజుల పాటు కార్యకర్తలందరూ గడపగడపకు వెళ్లి గత పదేళ్లలో చేసిన అభివృద్ధిని వివరించడంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సిలువేరు మొగిళి, మండల అధ్యక్షులు వైస్ ఎంపిపి చింతరెడ్డి మధుసూధన్‌రెడ్డి, నాయకులు నేతాని శ్రీనివాస్‌రెడ్డి, మేడిపల్లి శోభన్, కోరె రమేష్, గురిజపల్లి ప్రకాష్‌రావు, ఆముదాలపల్లి అశోక్‌గౌడ్, ఎంపిటిసిలు మాజీ సర్పంచ్‌లు ఎంపిటిసిలు నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుకెట్లా ?

### -చలివాగులో తోడేస్తున్న ఇసుకాసురులు
### -చోద్యం చూస్తున్న అధికారులు
### -రేయింబవళ్ళు అక్రమ తరలింపు



పరకాల-(ప్రభాతవార్త):

రూపటి ఇందిరమ్మ ఇండ్లదారులకు ఉచితంగా ఇసుకను తరలించుకోవచ్చని సీఎం ప్రకటించారు.దీంతో పరకాల నియోజకవర్గంలో పలు సరిహద్దు ప్రాంతంలో వాగులు ఉన్నాయి.చల్లపల్లి, నార్లాపురం గ్రామ శివారుల్లోంచి వాగులు ప్రవహిస్తాయి.ఆ వాగులో ఇసుకమేటలు విరివిగా ఉంటాయి.అలాగే పరకాల శివారు గుండా ప్రవహించే చలివాగు పరకాల మండలం,మొగుళ్ళపల్లి మండలాల గుండా ప్రవహిస్తుంది.ఇక్కడ నుంచి అతి మానేరు వాగులో కలిసి గోదావరిలో విలీనమవుతుంది.అయితే ఇప్పటికే ఆ ప్రాంతాల నుంచి వివిధ ప్రాంతాలు,ఇతర జిల్లాలకు ఇసుక అక్రమ రవాణా నిరాటంకంగా కొనసాగుతోంది.కొందరైతే ముందస్తుగా తమకు చెందిన పంట భూముల్లో ఇసుక డంప్‌లను ఏర్పాటు చేసుకున్నారు.ఇంకా చేసుకుంటూనే ఉన్నారు.పరకాల శివారులోని చలివాగు నుంచి ఇసుకాసురులు రేయింబవళ్ళు అనే తేడా లేకుండా ఇసుకను తరలిస్తున్నారు.ఇదిలా ఉండగా ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఇందిరమ్మ ఇల్లు ఒకటి.అయితే ఇండ్లు మంజూరైన లబ్దిదారులకు ఎలాంటి అనుమతి లేకుండానే ఇసుకను తరలించుకునే అవకాశం ప్రకటించింది.అయితే ప్రస్తుత వేసవి కాలంలో వాగుల నుంచి ఇసుకను తరలించుకునేందుకు రోడ్లు అను కూలంగా ఉన్నాయి.దాంతో ముందస్తుగా ఇసుకాసురులు పథకం ప్రకారం ఇసుక నిల్వలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఎన్నికల అమలులో ఉంది. కోడ్ ఎల్తువేసే దాకా ఎలాంటి పథకాలు అమలు సాధ్యం కాదు. ఈ ఉగాది సంవత్సరమంతా ఒకదాని తర్వాత ఒకటి అన్నచందంగా ఎన్నికలు జరుగనున్నాయి. అప్పటికి వర్షాకాలం వర్షాలను కుమ్మరిస్తూనే ఉంటుంది. కాగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కోడ్ ముగిసేదాక నిరీక్షించాల్సిన పరిస్థితులు వచ్చాయి.

# ఉపాధిహామీ పనులు కల్పించని అధికారులు..!

### -చేసిన పనులకు కొలతలు లేవు..
### -గిట్టుబాటు కానీ కూలి..
### -రోడ్డెక్కి ఆందోళన చేపట్టిన ఉపాధి కూలీలు

మహాముత్తారం, ఏప్రిల్ 30,(ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం యామన్‌పల్లి లో సుమారు 400 మంది ఉపాధి హామీ కూలీలు రొడ్డెక్కారు. మంగళవారం తమకు అధికారులు పనులు కల్పించడం లేదని, చేసిన పనికి కొలతలు పెట్టడం లేదని ఆరోపించారు. ఇంతకుముందు చేసిన పనికి రూ. 100 నుంచి రూ. 150 వరకే అకౌంట్లలో పడ్డాయని తెలిపారు.గత వారం రోజులు పనులు కల్పించి మిగితా రోజులు పనులు లేవని చెప్పారని రోజుల నుంచి పనులు లేక ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పనులు కల్పించి న్యాయం చేయాలని ఉపాధి కూలీలు డిమాండ్ చేశారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకపోతున్న కాంగ్రెస్

### -ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మహబూబాబాద్,ఏప్రిల్30,(ప్రభాతవార్త



త్వరలో జరుగబోయే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్‌లో ప్రచారంలో దూసుకపోతుంది. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని 23వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్‌పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళినాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూరుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టీ ఎంపి అభ్యర్థి బలరాంనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించి కేంద్రంలో రాహుల్‌గాంధిని ప్రధాన మంత్రిని చేయాలని కోరారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఘనపురం అంజయ్య, కౌన్సిలర్ హరినాయక్, చుక్కల ఉదయ్‌చందర్, గుగులోతు వెంకట్‌నాయక్, లింగాల వీరభద్రం, ఎం.డి అరుణ్, గుంజె హన్మంతు, స్వర్ణలత, సత్యమనోరమ, భూక్య లక్ష్మి, లకావత్ పద్మ, విజయ, ఆంగోతు భీమానాయక్, రామ్‌శెట్టి, వీరేందర్, నిమ్మల శ్రీను, వెంకటరెడ్డి, బానోత్ ప్రసాద్, బొడ రవి, లక్ష్మి, రామరాజు, ఉపేందర్, భాస్కర్, సాంబయ్య, రాందాస్, చిరంజీవి, కుమారస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బలరాం నాయక్‌ను ఆశీర్వదించండి

### : ఎమ్మెల్యే

దంతాలపల్లి,ఏప్రిల్ 30, (ప్రభాతవార్త



మానుకోట పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాంనాయక్‌ను ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించాలని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు.మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధిహామీ పనులు జరుగుతుండగా పనులు వద్దకు చేరుకుని ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వాని అండగా ఉండి,ఎంపి అభ్యర్థి బలరాం నాయక్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సన్నాహాక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, బిజెపి,బిఆర్ఎస్ పార్టీలను ఓడించి తగిన బుద్ది చెప్పాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే మహిళలకు ఉచితబస్సు ప్రయాణం, రూ.10లక్షల ఆరోగ్యబీమా,రూ.5వందలకే గ్యాసు సిలెండర్‌తోపాటు వచ్చే ఆగష్టు 15లోపు రైతులకు ఒకేసారి రూ.2లక్షలు రుణమాఫీ చేయనుందన్నారు. బలరాంనాయక్ గెలుపుకోసం కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# దేవాదుల ప్రాజెక్టు నిర్మాణం కాంగ్రెస్ ఘనతే

### -ప్రతిపక్ష నాయకుని మాటలు బూటకమే
### -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, ఏప్రిల్ 30, (ప్రభాతవార్త

రైతంగానికి సాగునీరందించి వ్యవసాయ రంగాన్ని సస్యశామలం చేయాలనే లక్ష్యంతో గోదావరి నదిపై దేవాదుల ప్రాజెక్టు నిర్మించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఇట్టి ప్రాజెక్టుపై ప్రతిపక్ష నాయకుడి మాటలు ఏమాత్రం నమ్మకూడదని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నర్సంపేట ప్రాంతంలో ఉన్న ప్రధాన నీటి వనరుల కేంద్రాలైన పాఖాల, రంగాయ చెరువులకు గోదావరి జలాలను రప్పించాలనే ఆశయంతో గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి తాను ప్రతిపాదనలు పంపానని తెలిపారు. 2009లో రూ.330 కోట్లతో ఫేజ్-3 ప్యాకేజీ 5 కింద సుమారు 40వేల ఎకరాలకు సాగునీరందించాలనే లక్ష్యంతో దేవాదుల ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులను మెగా కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారు పనులు దక్కించుకున్నారని ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత గోదావరి జలాలను రామప్ప చెరువులోకి అక్కడ నుంచి దేవాదుల రంగాయచెరువు ద్వారా పందిపంపుల వాగు మీదుగా పాఖాల చెరువులోకి నీరు రప్పించడం కోసం ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందనే ఉద్దేశంతో పనులు ప్రారంభిస్తే 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో మార్పిందన్నారు. ప్రధానంగా రంగాయ చెరువు ద్వారా పాఖాలతో పాటు మాదన్నపేట చెరువులోకి కూడా నీటిని రప్పించేందుకు తాను ప్రయత్నిస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుందన్నారు. ప్రస్తుత బిఆర్ఎస్ ప్రతిపక్ష నాయకుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తానే ఈ ప్రాజెక్టును మంజూరి చేసినట్లు గోదారి జలాలను పాఖాలకు రప్పించి రైతుల కాళ్ల కడిగామని గొప్పలు చెప్పుకున్నాడే తప్పా తాను చేసిందేమి లేదన్నారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యే దశలో వర్షాలు అధికంగా కురువడం వల్ల వరద ప్రవాహంతో గోదావరి నది ఉప్పొంగి, రామప్ప నుంచి నీటి ప్రవాహంతో పాఖాల చెరువు సమృద్ధిగా నిండేదన్నారు. నీటి ప్రవాహం కాల్వల ద్వారా వచ్చి పాఖాల నిండుకుంటే వరద ప్రవాహాన్ని చూపి మాజీ ఎమ్మెల్యే తప్పుడు ప్రకటనలు చేస్తూ రైతులను మభ్యపెట్టి షో చేశాడే తప్పా ఆయన చేసిందేమి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరి చేసిన ప్రాజెక్టు టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారానికి వాడుకొని పనుల్లో అవకతవకలకు పాల్పడిందన్నారు. ఇంజనీరింగ్ అధికారుల ప్రతిపాదనల మేరకు ప్రాజెక్టు నిర్మాణం జరిగి నీటి జలాలు అందుతున్నాయే తప్పా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషి చేసింది శూన్యమన్నారు.



పాఖాల ఆయకట్టు క్రింద కాల్వలు మరమ్మత్తులు చేయించలేని అసమర్ధులని అన్నారు. పాఖాల చెరువు క్రింద అధికారికంగా 18వేల ఎకరాల వరి సాగు ఉంటే అనాధికారంగా మరో పదివేల ఎకరాలు సాగవుతుందని, ఈ మొత్తం ఎకరాల సాగుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఏడే సాగు నీరందించామన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాలు, తప్పుడు ప్రకటణలు ఎవరు పట్టించుకునే పరిస్థితిలో లేరన్నారు. విద్యుత్‌ను సరఫరా చేసి మాదన్నపేట చెరువు మధ్యలో ఉన్న నీటిని కరెంట్ మోటర్ల ద్వారా ఆ తూము వద్ద పోయించి సాగు నీరంది స్తున్నామన్నారు. ఇలాంటి ప్రయత్నాలు చేసి రైతులకు సహకరిస్తుంటే ప్రతిపక్ష నాయకుడు చేస్తున్న ఊకదంపుడు మాటలు ఎవరు పట్టించుకోకూడదని డివిజన్‌లో ఉన్న రైతంగానికి ఎలాంటి ఆపద వచ్చిన ఆదుకుంటామని ఈ ప్రాంత వ్యవసాయ రంగాన్ని సస్యశ్యామలం చేయడం కోసం నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే మాధవరెడ్డి అన్నారు. ఆయనతో పాటు టిపిసిసి సభ్యుడు పెండెం రామానంద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల టాపర్‌లను అభినందించిన మంత్రి సీతక్క

వెంకటాపూర్, ఏప్రిల్ 30, (ప్రభాతవార్త :



వెంకటాపూర్ మండలం లోనే అత్యుత్తమ ఫలితాలు 100 శాతం సాధించి మండల టాపర్ లుగా నిలిచిన జడ్పీ హెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని బూస అక్షిత 9.8/10, గొట్టె శివ కుమార్ 9.8/10 లను మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క మంగళవారం అభి నందించారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ప్రధానో పాధ్యాయురాలును, ఉపాధ్యాయులను ఆమె అభినందించారు.

# ఆరోగ్యమైన జీవితానికై వ్యాయమం సాధన చేయండి

## -వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా



*ప్రభాతవార్త- బాలసముద్రం:*

పదవీ విరమణ అనంతరం కూడా తమ వ్యక్తిగత ఆరోగ్య కోసం వ్యాయామం నిరంతరం సాధన చేయాలని వరంగల్ పోలీస్ కమీషనర్ పదవీ విమరణ చేసిన పోలీస్ అధికారులను సూచించారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించారు. మంగళవారం పదవీవిమరణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమీషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పదవీవిరమణ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమీషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని పదవీవిరమణ చేస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, యం.రాజు, ఏఆర్‌ఎస్ఐ మదుసూధన్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుళ్లు బి.తిరుపతి, కే.బిక్షపతి, కానిస్టేబుల్ బాలయ్యలను వరంగల్ పోలీస్ కమీషనర్ చేతులతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ సుధీర్ఘ కాలంగా పోలీస్‌శాఖలో పనిచేయడమే కాకుండా క్లిష్టసమయాల్లో విధులు నిర్వహించి నేడు శాంతియుతమైన వాతావరణం కల్పించడంలో వీరు ప్రధాన కారకులని, నేటి తరం పోలీసులకు వీరు స్పూర్తిగా నిలుస్తారని, ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడం ప్రధానకారణం వారి కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని పోలీస్ కమీషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు సంజీవ్, సురేష్‌కుమార్, ఏసీపీలు ప్రార్థసారథి, అనంతరయ్య, ఆర్ఐలు శ్రీధర్ శ్రీనివాస్, స్పర్జన్‌రాజ్, చంద్రశేఖర్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్‌కుమార్‌తో పాటు, పదవివిరమణ పొందిన పోలీస్ అధికారులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మేడేను జయప్రదం చేయాలి

*పర్వతగిరి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

అంతర్జాతీయ కార్మిక దినోత్సవము సందర్భంగా ఊరు ఊరు వాడవాడలో ఎర్రజెండాలు ఎగురవేసి శ్రమదోపిడికి వ్యతిరేకంగా కార్మిక రాజ్యస్థాపన కోసం సమరశీల మిలిటెంట్ పోరాటాలు చేస్తూ అమరులైన అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి ఒక్కరు ప్రతిన బూనాలని, రివాల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్‌కుమార్ పిలుపునిచ్చారు. అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేసి త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ రద్దు చేసి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసేందుకు నాలుగు కోడ్‌లను తెచ్చిన బిజెపి మోడి ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు కర్షకులు, రైతులు తగిన రీతిలో గుణపాఠం చెప్పాలని అన్నారు. కార్మికుల హక్కుల కోసం చికాగో అమరవీరుల అందించిన స్పూర్తితో రానున్న కాలములో పోరాటాలకు సిద్దం కావాలని అన్నారు. గతంలో కేంద్రంలో యూపీఏ ప్రభుత్వ హయములో మన్మోహన్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యమాల ద్వారా సాధించుకున్న మహాత్మ గాంధృ జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టానికి తూట్లు పొడుస్తున్న బిజెపి ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తుందని అన్నారు. ఉపాధిహామి చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని సంవత్స రములు 200 రోజులు పనులు కల్పించి కనీస వేతన చట్టం ప్రకారం రోజుకు రూ.800 కూలి ఇవ్వాలని పట్టణ ప్రాంతంలో ఉపాధి పనులు కల్పించి కార్మికులు కర్షకులు, రైతులు శ్రమజీవులు అందరు నయభుస్వామ్య పెట్టుబడిదారి కార్పొరేట్ శక్తుల దోపిడి వ్యవస్థను అంతం చేసేందుకు శ్రమదోపిడికి వ్యతిరేకంగా సమరశీల మిలిటెంట్ పోరాటాలలో కార్మికులు కర్షకులు శ్రమజీవులు రైతులు అందరు కలిసి రావాల్సిన అంసరం ఉందని విజ్ఞప్తి చేశారు.

# ఎస్సెస్సీ ఫలితాల్లో షైన్ విద్యార్థుల ప్రభంజనం



*మొదటి పేజి తరువాయి*

కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నేలా విద్యారంగంలో విశిష్ట సంస్థగా పేరొందిన షైన్ విద్యార్థులు మంగళవారం విడుదలైన పది ఫలితాలలో తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకే తలమానికంగా నిలిచారు. షైన్ అంటే కేవలం ఐఐటినే కాదని అన్ని రంగాల్లో మీమే ముందుంటామని మరోసారి రూడి అయ్యిందని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్‌యాదవ్ తెలిపారు. పదిలో పది జీపీఏ పాయింట్లు సాధించడంలో షైన్ ఎప్పుడు అగ్రస్థానంలో నిలుస్తుందని మరోసారి నిరూపించబడిందన్నారు. జిల్లాలోనే అత్యధికంగా పది జీపీఏ సాధించింది. అంతేగాకుండా 56మంది 9.8 జీపీఏ, 50మంది 9.7 జీపీఏ, 56మంది 9.5 జీపీఏ, 43మంది 9.3 జీపీఏ, 55 మంది 9.2 జీపీఏ సాధించారని చైర్మన్ మూగల కుమార్ యాదవ్ తెలిపారు. త్రీనగరంలోనే కాక రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచారు. 222, హిందిలో 166, ఇంగ్లీష్‌లో 125, మ్యాథ్స్‌లో 265, సైన్స్‌లో 248, సోషల్‌లో 213 కూడా అత్యధిక 10 గ్రేడ్ పాయింట్లు సాధించారని పాయింట్లు సాధించిన విద్యార్థులను షైన్ యాజమాన్యం అభినందించారు. దేశంలోనే ప్రతిష్టాత్మక కళాశాలల్లో షైన్ విద్యార్థులు ఉన్నారని దానికి క్రమశిక్షణతో కూడిన విద్యాభోదనే సాధ్యమని డా.పి.రాజేంద్రకుమార్ తెలియజేశారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ద మానసిక వికాసం, విలువలతో కూడిన విద్యనందిస్తూ నూతన సమాజ నిర్మాణమే షైన్ విద్యాసంస్థల లక్ష్యమని డైరెక్టర్ మూగల రమ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఐటి కోఆర్డినేటర్ మూగల రమేష్, షైన్ ఎర్రగట్టు గుట్ట చైర్మన్ జే.శ్రీనివాస్, ప్రిన్సిపాల్స్ జీ.రాజ్‌కుమార్, బి.సంపత్, పి.విశాల్, కవితరాణి, దినేష్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఓటరు అవగాహన కరపత్రాన్ని విడుదల చేసిన కలెక్టర్ సిక్తాపట్నాయక్



*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం హన్మకొడ జిల్లా అధ్యక్షులు, వారి బృందం లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఓటరు అవగాహనపై రూపొందించిన కరపత్రాన్ని మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా జిల్లా అధికార యంత్రాంగం వివిధ ప్రచార, ప్రసార, ఇతర మాధ్యమాల ద్వారా విసృతంగా స్వీఫ్ కార్య క్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అదే విధంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు ఠాకూర్ రతన్‌సింగ్, వారి బృందం సభ్యులను కలెక్టర్ అభి నందించారు. హనుమకొండ నగరంలో ఓటింగ్ వంద శాతం నమోదయ్యే విధంగా ప్రజలను చైతన్య పర్చడం వంటి అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. వేసవి దృష్ట్యా ప్రతి పోలింగ్ కేంద్రంలో త్రాగునీరు నీడ ఉండే విధంగా షామియానాలు ఇతర మౌళిక వసతులు కల్పించడం జరుగు తందన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధి కారులు కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొడియాల శ్రీనివాస రావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం.శివాజీ, బండ కాళిదాసు, కందు కూరి విజయరామరావు తదితరులు పాల్గొన్నారు.




# పనిలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు

*బయ్యారం,ఏప్రిల్30,ప్రభాతవార్త*



మండలం లోని ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలో ఐటిడిఏ నిధులలో భాగంగా గ్రామీణ రోడ్ల విస్తరణలో భాగంగా గుత్తెదారు కంకర పరిచి రోలింగ్ చేయడం మరిచారని, లింకు రోడ్ల మద్య కల్వర్టులు నాసిరకంగా ఉన్నాయని స్థానికుల సమాచారం మేరకు సంబందిత అధికారులు మంగళ వారం కాకతీయ నగర్, మహదేవుని గుడి, స్మశాన వాటిక రోడ్డుపై పరిచిన కంకర పనులను పరిశీలించేందుకు ఐటిడిఏ చీఫ్ ఇంజనీర్ శంకర్, క్వాలిటి, క్వాంటిటి అధికారులు ఈఈ రాము, డిఈ నర్సింహ, పర్యవేక్షణ డిఈ రామిరెడ్డి సందర్శించి రోడ్డు పనులను మెటీరియల్ క్వాలిటి, క్వాంటిటి క్షేత్రస్థాయిలో పలుచోట్ల తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా ఈదుల వాగుపై నిర్మిస్తున్న పైప్‌లైన్ కల్వర్టు, నిర్మాణం, అక్కడే ఉన్న ఇసుక, కంకర మెటీరియల్ పరిశీలించి శాంపిల్‌ను క్వాలిటీ అధికారులు తమ వాహనాలలో తీసుకెళ్లాఉరు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ శంకర్ మాట్లాడుతూ రోడ్డు పనుల్లో గుత్తెదారుకు టెండరు కొంత సమయం ఇస్తుంది. ఆసమయంలో పనులు చేస్తున్నారు. చేసిన పనులకు టెండర్ దారునికి కొంత బిల్లు రాకపోవడంతో పనులు ఆలస్యంగా నడుస్తున్న మాట నిజమే అన్నారు. పనుల నాణ్యతలో మెటీరియల్ నివేదిక పరిశీలించిన అనంతరం పై అధికారులకు నివేదిక పంపి వారిచ్చే సూచనలు, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# యూనివర్శిటీ మహిళా కళాశాలలో సావిత్రిబాయిపూలే విగ్రహ ఆవిష్కరణ

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :*



విశ్వవిద్యాలయ మహిళా కళాశాలలో సావిత్రిబాయి పూలే విగ్రహ ఆవిష్కరణ, కళాశాల వార్షికోత్సవం మహిళలు చదువుతోపాటు సామాజిక సమస్యలకు పరిష్కరించడంలో కూడా ముందుండాలని సావిత్రిబాయి పూలే విగ్రహ ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా పాల్గొని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జీవితం ప్రతీ ఒక్కరికి ఆదర్శమని ఆమె జీవితం మొత్తం మహిళలకు విద్యతోపాటు వారికి సమాన హక్కులు కలిగి ఉండాలని పోరాటం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా ఆచార్య పి.రవికుమర్, ఎన్ఐటీ వరంగల్ విశ్వవిద్యాలయ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బిఎస్ఎల్ సౌజన్య, కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఆచార్య రాజిరెడ్డి, ఆచార్య ధరావత్ సక్రియ, ఆచార్య తిరుమలదేవి పాల్గొన్నారు. 2021-23విద్యాసంవత్సరానికి 8కోర్సులకు సంబంధించి కోర్స్ టాపర్స్‌కు బంగారు పథకంతోపాటు సర్టిఫికెట్ అంది ంచారు. కళ్శాశాలలో జరిగిన క్రీడోత్సవాలలో112మంది క్రీడా కారునిలకు బహుమతులను ప్రధానం చేశారు. సాంస్కృతిక సాహిత్యపరమైన అంశాలలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎడెల్లి రవీందర్, డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, డా.కె.కవిత, డా.మధుశ్రీ, డా.వావిళ్ల కుమారస్వామి, డా.లలితకుమారి, డా.నాగరాజు, డా.రాజేందర్, జోష్ణ, రజిత, బోధనేతర సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పదవి విరమణ సన్మానం

*భూపాలపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఎంపిటిసి నందు బిందెలు చందరావు పదవీ విరమణ సన్మానం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొని ఐఎస్‌టియుసి పక్షాన శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రత్నం సమ్మిరెడ్డి కేంద్రకమిటి నాయకులు, కొలిపాక నర్సింగరావు, సీనియర్ నాయకులు మండల నివాస్, అశోక్, షిఫ్ట్ ఇంచార్జ్, దామెర నర్సయ్య, దుర్గం రవి, చంద్రయ్య గారు, భద్రయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## సత్తాచాటిన జనగామ కేజీబీవీ విద్యార్థులు







జనగామ టౌన్,ప్రభాతవార్త : మంగళవారం రోజున 2023-24విద్యానంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్సీ ఫలితాలలో జనగామ కేజీబీవీ విద్యార్థులు తమ సత్తాచాటారు. ఈసందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డి.రాణి మాట్లాడుతూ జనగామ కేజీబీవీలో ఎం.శ్రావణి 10జీపీఏ సాధించగా, జి.వినూత్న 9.8, ఎస్.అర్చిత 9.7తోపాటు ముగ్గురు 9.5జీపీఏ సాధించగా మరో 13మంది విద్యార్థులు 9జీపీఏ సాధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల అందరికి కూడా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డి.రాణి, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియచేశారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు



పాలకుర్తి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : పాలకుర్తి మండలకేంద్రంలో కొండాపురం పెద్దతండా కెలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బానోతు సుందర్‌నాయక్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో చికిత్సపొందుతూ గాంధీ ఆస్పత్రిలో మరణించారు. ఈసందర్భంగా వారి కుటుంబాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి సందర్శించి పరామర్శించారు. కార్యక్రమంలో ఎస్టీసెల్ అధ్యక్షులు లావుడ్య భాస్కర్‌నాయక్, పెద్దతండా కె అధ్యక్షులు లావుడియా బాలాజీనాయక్, కొండాపురం అధ్యక్షులు మంగ అంజయ్య, యూత్ అధ్యక్షులు హలవత్ దస్రునాయక్, సీనియర్ నాయకులు గుగులోతు లచ్చీరాం, బానోతు మగతానాయక్, రవీందర్, రాందాస్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 30 : మణుగూరు మండల కేంద్రంలోని పీవీకాలనీ క్రాస్‌రోడ్డు నందుగల శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి. సత్యనారాయణ రావు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో కస్తూర్బాగాంధీ విద్యార్థుల ప్రతిభ



పాలకుర్తి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : పాలకుర్తి మండలకేంద్రంలో తెలంగాణలో ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల ప్రత్యేక అధికారిని నవీన తెలిపారు. 33మంది విద్యార్థినిలకు గాను 33మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వందశాతం ఫలితాలు రావడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని తెలిపారు. ఎం.వైష్ణవి 9.5జీపీఏ, కె.అఖిల 9.2జీపీఏ సాధించినట్లు తెలియచేశారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో కాలిన కొబ్బరిచెట్లు.. వ్యవసాయ పైపులు



బచ్చన్నపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : మండలంలోని కట్కూరు గ్రామంలో విద్యుత్ వైర్లు షార్ట్‌సర్క్యూట్ కావడంతో కొబ్బరిచెట్లు, వ్యవసాయ వాటర్‌పైపులు, వరి కాలిపోయిన సంఘటన మంగళవారం జరిగింది. వివరాల ప్రకారం శాగడొండ కరుణాకర్‌రెడ్డి వ్యవసాయ భూమిలో మధ్యాహ్నం విద్యుత్ వైర్లు షార్ట్‌సర్క్యూట్‌తో కొబ్బరిచెట్లు, వాటర్‌పైపులు కాలిపోయాయని, రైతు పొలంలో గల విద్యుత్‌లైన్లు చాలా ప్రమాదకరంగా మారాయని, పాత కాలంలో చుట్టుపక్కల రైతులకు విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటుచేసిన విద్యుత్‌లైన్లు ఇప్పటివరకు మరమ్మతులు చేయకపోవడంతో వైర్లు వేలాడుతూ ఒకదానికొకటి తాకుతూ షార్ట్‌సర్క్యూట్ అవుతు ఏదో ఒక నష్టం జరుగుతుదన్నారు.

గతంలో గడ్డివాములు కోతకు వచ్చిన వరి కాలిపోయాయని, కొత్తగా విద్యుత్‌లైన్లు ఏర్పాటు చేసేటప్పుడు నిబంధనలు పాటించకపోవడం, నాణ్యత లేకుండా తాత్కాలిక పనులు చేయడం కాంట్రాక్టర్‌పనులు చేసేటప్పుడు అధికారుల ఉదాసీనత వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయడానికి అధికారులు అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు శాపంగా మారిందని, ఈసంఘటనపై అధికారులు స్పందించి తగుచర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ఈనెల 3న హోమ్ ఓటింగ్

### పినపాక ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 30 : ఈ నెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని పినపాక అసెంబ్లీ సెగ్మెంట్‌లో దివ్యాంగులు, 85సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఈ నెల 3న హోమ్ ఓటింగ్ నిర్వహించనున్నట్లు పినపాక నియోజకవర్గ ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని 7మండలాల్లో 45మంది 85సంవత్సరాలకు పైబడినవారు, 78మంది దివ్యాంగులు హోమ్ ఓటింగ్‌కోసం ధరఖాస్తు చేసుకున్నారన్నారు.

ఈ వివరాలు రూట్ మ్యాప్ ద్వారా పోలింగ్ సిబ్బంది, హోమ్ ఓటింగ్‌లో పాల్గొనే ఓటరు, సంబంధిత పార్టీలు, పోటీచేసే అభ్యర్థులకు తెలియజేసినట్లు తెలిపారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షాఫీజుకు రేపే చివరితేదీ

జనగామ టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులు మే 2వ తేదీ(గురువారం)లోగా పరీక్షా ఫీజు చెల్లించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.ఆంజనేయరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులతోపాటు ఇంప్రూమెంట్ పరీక్షలు రాసే విద్యార్థులు సంబంధిత కళాశాలలో మే2వ తేదీ గడువులోపు పరీక్షా ఫీజు చెల్లించాలని ఆయన సూచించారు. ఈ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు లేట్ పీజు పొడగింపు ఉండదని, విద్యార్థులు ఈవిషయమై సకాలంలో గడువులోపు ఫీజు చెల్లించి మే 24వ తేదీన ప్రారంభమయ్యే పరీక్షలకు సన్నద్ధం కావాలని ఆయన ఈసందర్భంగా కోరారు.

## కంచనపల్లిలో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్



రఘునాథపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండగా శాంతిభద్రతల నడుమ ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జనగామ రూరల్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం వరంగల్ కమిషనర్ ఆదేశాల మేరకు కేంద్ర బలగాలతో పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును నిర్వహించుకోవాలని ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ఓటుహక్కును ప్రతీ ఒక్కరూ నిర్వహించుకుని బాధ్యతగల ప్రజలుగా మెలగాలని అన్నారు. ఎన్నికల నేపథనయంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతీ ఒక్కరూ నిబంధనలను పాటించాలని అన్నారు. ఎన్నికల్లో ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు తావివ్వకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటుహక్కును వినియోగించుకుని మంచి పాలకులను ఎన్నుకునే హక్కును రాజ్యాంగం కల్పించిందని, చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన చైతన్యం తీసుకవచ్చేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించుకునేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తిచేశారు. ఫ్లాగ్‌మార్చ్‌లో ఎస్ఐలు దూదిమెట్ల నరేష్, రాజేందర్, సిహెచ్.రాజు, నవీన్, రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



బచ్చన్నపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : ఇటీవల మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త రాగిశెట్టి కిషన్ భార్య మరణించగా కాంగ్రెస్‌పార్టీ జిల్లా సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. అదేవిధంగా ఇటీవల జనగామలో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వెళ్లుతూ బైక్‌పైనుంచి పడి గాయపడిన పార్టీ కార్యకర్త కర్రె రవిని పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, అల్వాల ఎల్లయ్య, మాసపేట రవీందర్‌రెడ్డి, కర్రె నరేష్, శ్రీధర్, గంగరబోయిన మహేందర్, రాములు, రమేష్, జార్జి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి అండగా నిలిచిన దాతలు

చెన్నారావుపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త మండల కేంద్రం చెన్నారావుపేటలో తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ బాలికకు దాతలు అండగా నిలిచిన సంఘటన మంగళవారం నెలకొంది. గ్రామానికి చెందిన తడుక అనిల్‌తో పాటు అతని భార్య అనారోగ్య సమస్యలతో మృతిచెందగా వారి కూతురు అనాధగా మిగిలిపోయింది. ఈ ఘటన గ్రామంలో పలువురిని కలిచివేసింది. దీంతో బాలిక తండ్రి అనిల్ నాటి స్నేహితులు 2006-2007 విద్యాసంవత్సరం పదో తరగతి విద్యార్థులంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. తమతో పాటు కొంత మంది స్నేహితులు దాతలతో సమస్యలు వివరించి విరాళాలు సేకరించారు. దీంతో వసూలైన రూపాయలు 25వేలను పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేసి అట్టి పత్రాలను బాలిక తాత సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో మాదాసి రమేష్, మండ విక్రమ్, తడుక రాజు, తడుక నర్సయ్య తదితరులు ఉన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ప్రజాపాలనతో గరిబోళ్లకు ఇండ్ల పట్టాలివ్వాలి

<u>నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త</u>

ప్రజాపాలనలో గరిబోళ్లకు ఇండ్ల పట్టాలివ్వాలని దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్, మహాజన సోషలిస్ట్ ఉద్యమపార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అందె రవిలు అన్నారు. మంగళవారం గరిబోళ్ల తృతీయ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభధ్యక్షులుగా తడుగుల విజయ్‌మాదిగ వ్యవహ రించగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ఇప్పుడు ప్రజాపాలన ప్రభుత్వం నడుస్తుందని, మలిదశ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని, పదేళ్ల కేసిఆర్ ప్రభుత్వ పాలనలో ప్రశ్నించే గొంతులను సంకెళ్లు వేసింది. నర్సంపేట ప్రభుత్వ భూమిలో 813 సర్వే నెంబర్లు గూడు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకోవడం జరిగింది. మూడు సంవత్సరాలుగా రెక్కగాని డొక్కాడని గరిబోళ్ల గుడిసెలకు వేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అగ్రకుల గరిభోళ్లకు పట్టాలు ఇవ్వాలని ప్రజాపాలన ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రతికాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్లివ అక్షర యుద్ధం మహాప్రస్థానపు మహావిప్పోటన అక్షర రవలి శబ్ధాలు నేను సైతం ప్రపంచానికి సమితను



ఒక్కటై హోవుతిచ్చారు. మహాకవి శ్రీశ్రీ ప్రజలను చైతన్యపరిచారు. సమితి అని ఒక్కటై సమితను ఒక్కటే హౌతెచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమ ప్రతినిధులు జలగం రమేష్, డిపిఆర్ ఫేస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బాబురాజుయాదవ్, విహెచ్‌పిఎసిఎస్ జిల్లా అధ్యక్షులు బోయిని నారాయణ, జంబో, మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపుల మాలతి లత, చింతం సిద్ధార, మునిగే యాకోబు, మాదాసి బాబు, వీరేశం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వీడ్కోల సమావేశం



<u>నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త</u>

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మల్లం నవీన్ అధ్యక్షతన తృతీయ సంవత్సర విద్యార్థులకు రెండో సంవత్సరం విద్యార్థులు ఘనంగా వీడ్కోల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రాన్ని శుభారంభం ప్రార్థన గీతం జ్యోతి ప్రజ్వల చేసిన అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తాము సాధించవలసిన లక్ష్యాలను నిర్ధారించుకొని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. కళాశాల నుండి ఈ సంవత్సరం బయటికి వెళ్లే విద్యార్థులు వివిధ యూనివర్సిటీలలో ఉన్నత విద్యను అభ్యాసించాలని కోరారు. విద్యార్థిని విద్యార్థులు వివిధ రంగాలలో ఉన్న స్థానాలలో స్థిరపడి తల్లిదండ్రులకు, కళాశాలకు గౌరవం, ఖ్యాతిని తీసుకురావాలన్నారు. కళాశాలకు అటానమస్ హోదా ఉందని, తెలుపుతూ ఈ సౌకర్యం వలన కళాశాలలో మార్కెట్ డిమాండ్ అనుగుణంగా నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. కళాశాలలో ఈ సంవత్సరం నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థిని విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్‌ను, సిబ్బందిన శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అల రించాయి. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.శ్రీనాథ్, స్లాఫ్‌క్లబ్ సెక్రటరి డాక్టర్ ఐ శివనాగ శ్రీను, అకాడిక్ కోఆర్డినేటర్ యం.నరేందర్, మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ టి.సుమతి, టి.రమేష్, యల్.సత్యనారాయణ, డాక్టర్ బి.విష్ణుకుమార్, డాక్టర్ జి.ప్రసూన, డాక్టర్ లకన్‌సింగ్, యం.సమ్మయ్య, డాక్టర్ యం.శైలజ, డా.బి.రమేష్, పి.త్యాగయ్య, డా.వి.పూర్ణచందర్, ఏవో శ్రీమతి యన్ స్వరూప రాణి, నాన్‌టిచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు చైతన్య కరపత్రాన్ని ఆవిష్కరించిన ఏసిపి

<u>నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త</u>

పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో వినియోగదారుల మండలి, స్వచ్ఛంద సంస్థల సమైక్య నర్సంపేట డివిజన్ ఆధ్వర్యంలో ఓటింగ్ శాతం పెంచుట కొరకు ఓటరు చైతన్య కరపత్రాన్ని నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకొని ఓటింగ్ శాతాన్ని పెంచుటకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఓటరు చైతన్య కార్యక్రమాన్ని చేపట్టి వినియోగదారుల మండలి బాద్యులను, స్వచ్ఛం సంస్థల బాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సిఐ రమణమూర్తి, దుగ్గొండి సిఐ రాజగోపాల్, నల్లబెల్లి ఎస్ఐ రామారావు, చెన్నారావుపేట ఎస్ఐ అరుణ్,



దుగ్గొండి ఎస్ఐ, ఖానాపురం ఎస్ఐ రఘుపతి, నర్సంపేట ఎస్ఐ, వినియోగదారుల మండలి జిల్లా అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్, స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ బాధ్యుడు బెజ్జంకి ప్రభాకర్, ఎస్ఆర్ ఫౌండేషన్ బాధ్యుడు ఎర్రబోయిన రాజశేఖర్, స్వేచ్ఛ శ్రీ స్వచ్ఛంద సంస్థ బాధ్యురాలు మైసా వసంత, కస్టమర్ ఫోరం సభ్యులు నాగెల్లి సారంగం, సభ్యులు కాసుల వెంకటాచారి, రాముసేవక్‌లు పాల్గొన్నారు.

## పదవతరగతి వార్షిక ఫలితాల్లో దుగ్గొండి హైస్కూల్

**-విద్యార్థిని బత్తుల నవ్య మండల టాపర్ 9.7జిపిఏ**

**-దుగ్గొండి మండలంలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం 95.1 శాతం**

**దుగ్గొండి, ఏప్రిల్ ౩౦, ప్రభాతవార్త** మార్చిలో పదవ తరగతి వార్షిక పరీక్షలు జరిగినాయి.మంగళవారం పదవతరగతి వార్షిక ఫలితాలు విడుదల అయ్యాయి.దుగ్గొండి హైస్కూల్ విద్యార్థిని భత్తుల నవ్య 9.7జిపిఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది.అనంతరం విద్యార్థిని ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.కాగా మల్లంపల్లి హైస్కూల్‌కు చెందిన రాంచరణ్‌కు 9.3జిపిఏ సాధించి మండల రెండవ టాపర్‌గా నిలిచారు.కాగా నాచినపల్లి హైస్కూల్‌కు చెందిన శ్రీవిద్యా 9.3జిపిఏ సాధించి మండల రెండవ టాపర్‌గా నిలిచారు.కాగా దుగ్గొండి హైస్కూల్‌కు చెందిన సట్ల శివ 9.3జిపిఏ సాధించి మండల రెండవ టాపర్‌గా నిలిచారు.కాగా మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతి బాపూలే గురుకుల పాఠశాల విద్యార్థి మంగ విష్ణు 10/10జిపిఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారు.గంధం సాయిరామ్ 9.8జిపిఏ సాధించి మండల రెండవ టాపర్‌గా నిలిచారన్నారు. అనంతరం విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కూరోజు దేవేందర్ శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. పాఠశాలలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత శాతం సాధించారు.కాగా టిఎస్‌డబ్ల్యూఈఎస్ పాఠశాల నాచినపల్లి విద్యార్థిని మాలోతు మౌనిక 10/10 జిపిఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారు.మండల కేంద్రం ఆదర్శ పాఠశాల విద్యార్థిని వైష్ణవి 10/10జిపిఏ సాధించి, గాధం ఐసు 10/10జిపిఏ ,అర్చన 10/10జిపిఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారు.అనంతరం పాఠశాల చైర్మన్ రవి, డైరెక్టర్ బుచ్చన్న, ప్రిన్సిపాల్ శశిధర్ విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.కాగా మండలంలోని తిమ్మంపేట హైస్కూల్ పాఠశాల విద్యార్థులు వందశాతం సాధించారని ప్రధానోపాధ్యాయుడు పెంచాల స్వామి తెలిపారు.కాగా మండలంలోని లక్ష్మీపురం హైస్కూల్ విద్యార్థులు 10మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 10మంది ఉత్తీర్ణత శాతం సాధించారని పాఠశాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి తెలిపారు.





## అనుమతి లేని కట్టడాన్ని కూల్చివేసిన అధికారులు

<u>నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త</u>



పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన రేకుల షెడ్డును అధికారులు మంగళవారం కూల్చివేశారు. నెక్కొండ రోడ్డు 702 సర్వే నెంబర్ అసైన్డ్ భూమిలో ఓ వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రికి రాత్రే రేకులషెడ్ నిర్మించారు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన రేకుల షెడ్డును తొలగించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఇందుకు స్పందించిన సంబంధిత అధికారులు వారం రోజులు గడువు పెట్టి అనుమతి పత్రాలు చూపించాలంటూ నోటీసులు ఇచ్చారు. ఎలాంటి అనుమతి పత్రాలు చూపించక పోవడంతో అధికారులు రేకులషెడ్డును తొలగించారు.

## నేడు కాంగ్రెస్ ఎన్నికల సన్నాహక సమావేశం

<u>చెన్నారావుపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త</u>

మండల కేంద్రం చెన్నారావుపేటలో నేడు పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ తెలిపారు. ఇందుకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అలాగే మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి బలరామ్‌నాయక్‌లు వస్తున్నారన్నారు. ఇందుకు గ్రామ స్థాయి నుండి కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు అధిక సంఖ్యలో తరళివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల బాలికలు

<u>చెన్నారావుపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త</u>

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. మంగళవారం విడుదలైన వార్షిక పరీక్షల్లో మండలంలోని అమీనాబాద్ మోడల్‌పాఠశాలకు చెందిన విద్యార్థిని లావుడ్య నవ్యశ్రీ 9.7 జీపీఏతో మండలంలో ద్వీతీయ స్థానంలో నిలిచిందని మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. అలాగే ఇదే పాఠశాలకు చెందిన సౌమ్యశ్రీ 9.3, హాసిని 9.2, సిద్ధు, పూజితలు 9.0లు సాధించారన్నారు. అలాగే స్థానిక కస్తూర్భాగాంధీ బాలికల గురుకులంలో 40మంది బాలికలకు గాను 39మంది ఉత్తీర్ణత సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ జ్యోతి తెలిపారు. ఇందులో బి.స్పందన, ఏ.స్పందనలు 9.5 జి.అక్షిత 8.8 జీపీఏ సాధించారన్నారు. కాగా మండలంలోని అన్ని పాఠశాలల్లో ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం పెరిగినట్లు విద్యాశాఖాధికారి రత్నమాల తెలిపారు. మొత్తం 90.51 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా ఇందులో బాలురే అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. అలాగే స్థానిక సిద్దార్థ గురుకులం విద్యార్థి జి.అజయ్ 9.8 జీపీఏతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు సిద్దార్థ ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డి తెలిపారు.





# బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకరమణారెడ్డి



*టేకుమట్ల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలని భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలోని బోర్నపల్లి, వెంకట్రావుపల్లి (బి) ద్వారకపేట రాఘవాపూర్, గర్మిళ్ళపల్లి, రామకృష్ణాపూర్ (వి) గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మే 13వ తేదీన జరిగే పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. అనంతరం ఆయా గ్రామాలలో జరుగుతున్న ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ పనులలో నిమగ్నమైన ప్రజలతో మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రతిపక్ష హోదాలో ప్రజా గొంతుక వినిపించాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. బోర్నపల్లి గ్రామంలో ప్రచారంలో భాగంగా తిరుగుతున్న క్రమంలో వేసవి తాపానికి తట్టుకోలేక భూర్నపల్లి గౌడ్ అన్నారు. అందించిన తాటి మంజులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి స్వీకరించి వేసవిలో తాటి మంజులవల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, వైస్ ఎంపిపి పోతన వేణి ఐలయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, టేకుమట్ల ఎంపిటిసి ఆది సునీత రఘు, వెల్లంపల్లి మాజీ సర్పంచ్ ఒరుగంటి సుధాకర్, బిఆర్ఎస్ మండల నాయకులు బందెల నరేష్, గువ్వాడి లక్ష్మణ్, బోడ్డు సదానందం, నేరెళ్ల రామకృష్ణ గౌడ్, కుందనపల్లి మాజీ సర్పంచ్ పొన్నం కోమల చంద్రయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ దొడ్ల కోటి తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి ని పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చేస్తా

## -పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య



*రేగొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో భూపాలపల్లి ని పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానని వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భూపాలపల్లి పరకాల వర్గాలను కలుపుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జన జాతర బహిరంగ సభలో కడియం కావ్య మాట్లాడారు. భూపాలపల్లి ప్రాంతంలో బొగ్గు గనులు, గోదావరి నీళ్ల పుష్కలంగా ఉన్నాయని అన్నారు. ఆ వనరులను ఉపయోగించుకొని ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని అన్నారు. బిజెపి ప్రభుత్వం మహిళలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ పదేళ్ల కాలంలో మహిళలపై ఎన్నో అత్యాచారాలు అఘాయిత్యాలు జరిగాయని, దళిత ముస్లిం మైనార్టీ మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి బిజెపిని గెలిపిస్తే మహిళలకు ఆత్మరక్షణ కరువవుతుందని అన్నారు. మహిళా రిజర్వేషన్ కోసం, మహిళల రక్షణ కోసం తప్పకుండా పోరాడుతామని అన్నారు. వరంగల్ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామని తెలిపారు.

# కార్మిక, కర్షక లోకానికి మేడే శుభకాంక్షలు

## రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

*పోచమ్మ మైదాన్, ఏఫ్రిల్ 30, ప్రభాతవార్త*

కార్మికులు, శ్రామికులు ప్రగతి నిర్మాతలని, అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే)ను పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ కార్మికలోకానికి శుభాకాంక్షలు తెలిపారు కార్మికులు, శ్రామికులు భాగస్వామ్యం లేకుండా ఏ వ్యవస్థ అభివృద్ధి చెందలేదని అన్నారు. నేడు మనం చూస్తున్న ఈ దేశ రూపు రేఖలు తమ రక్తాన్ని స్వేదంగా చిందించిన కార్మికుల అనవాళ్లని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఆర్థిక దోపిడి, అసమానతలను రూపు మాపి సమ సమాజాన్ని నిర్మించేందుకు కాంగ్రెస్ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తున్నదని మంత్రి చెప్పారు. అనేక ప్రభుత్వ



రంగ సంస్థలను స్థాపించి కోట్లాది మందికి ఉపాధిని కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కనీస వేతన చట్టం, ఉపాధి హామీ పథకాలు, కార్మిక సంక్షేమం, వికాసం పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి మచ్చు తున కలని పేర్కొన్నారు. కార్మిక, కర్షక వర్గాల సంక్షేమమే లక్ష్యంగా గల్ఫ్ కార్మి కులకు ప్రత్యేక బోర్డు, శ్రామిక్ న్యాయ్, కిసాన్ న్యాయ్ హామీలను కేంద్రంలో అధి కారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని మంత్రి సురేఖ తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే శ్రామిక లోకానికి మంచి రోజులు వస్తాయని అన్నారు. మోడీ ప్రభుత్వానికి కార్మికులంతా సంఘటితమై బుద్ధి చెప్పాలని సురేఖ పిలుపునిచ్చారు.

# మృతుల కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

పట్టణంలోని రెండో వార్డుకు చెందిన ముత్తినేని శ్రీనివాస్, 18వ వార్డుకు చెందిన కొండ్ర సదానందం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మున్సిపాలిటీ కౌన్సిలర్ కలకంటి విజయ్‌కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, నర్సంపేట అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాష్, మాజీ వార్డు మెంబర్లు గాజులరమేష్, మేరుగు సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు లాక్కార్సు రమేష్, బాణాల శ్రీనివాస్ శ్రీరామోజు మురళి, మహమ్మద్ బాబా, బైరి మురళి, గిరగాని రమేష్, రామగోని శ్రీనివాస్, కొల్లూరి రాజు, గడ్డమీది తిరుమల్, గండి గిరి తదితరులు పాల్గొన్నారు.






జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

# మండల టాపర్‌గా కేజీబివి విద్యార్థిని ప్రవళిక

*టేకుమట్ల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



పదో తరగతి వార్షిక పరీక్షలలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని పిల్లి ప్రవళిక 9.3 జిపిఎ సాధించి టేకుమట్ల మండల టాపర్ ప్రఖ్యాతి పొందింది. ఈ సందర్భంగా టేకుమట్ల ఎంఈఓ కోడెపాక రఘుపతి మట్లాడుతూ టేకుమట్ల మండల వ్యాప్తంగా ఉన్న జెడ్పిహెచ్ఎస్ స్కూళ్లలో 148 మంది విద్యార్థిని విద్యార్థులు ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరు కాగా 129 మంది పాసయ్యారని, 19 మంది ఫెయిలయ్యారని ఆయన తెలిపారు. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పదవ తదరగతి చదివిన పిల్లి ప్రవళిక 9.3 జిపిఏ సాధించి మండల టాపర్‌గా నిలిచినందుకు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ స్వప్న టాపర్ ప్రవళికను అభినందించారు.

# జన జాతర సభకు భారీగా తరలివచ్చిన జనం

*రేగొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జన జాతర భారీ బహిరంగ సభకు జనం భారీగా తరలివచ్చారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జన జాతర భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై ప్రసంగించారు. కాగా ఈ భారీ బహిరంగ సభకు పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల ప్రజలు కాంగ్రెస కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేశారు. లారీలు, డీసీఎం వ్యాన్లు, ట్రాక్టర్లు, టాటా ఏసీ వాహనాల్లో సుమారు లక్షమంది తరలివచ్చారు. సభ అనంతరం తిరిగి వెళుతున్న క్రమంలో మండల కేంద్రంలో సుమారు గంటపాటు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది పోలీసులు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

# పదవి విరమణ సన్మానం

*భూపాలపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఎంపిటిసి నందు బిందెలు చందరావు పదవీ విరమణ సన్మానం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొని ఐఎస్‌టియుసి పక్షాన శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రత్నం సమ్మిరెడ్డి కేంద్రకమిటి నాయకులు, కొలిపాక నర్సింగరావు, సీనియర్ నాయకులు మండల నివాస్, అశోక్, షిప్టు ఇంచార్జ్, దామెర నర్సయ్య, దుర్గం రవి, చంద్రయ్య గారు, భద్రయ్య, నారాయణ,పాల్గొన్నారు.



# ఆత్మహత్యలే పరిష్కారం కాదు

## -గార్ల,బయ్యారం సిఐ రవికుమార్



బయ్యారం,ఏప్రిల్30,ప్రభాతవార్త

పదొవ తరగతి ఫలితాలు మంగళవారం విడుదలైన సందర్భంగా ఫెయిల్ అయిన విద్యార్థులు కలతచెంది ఆత్మహత్యలకు పాల్పడవద్దని గార్ల, బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ అన్నారు. మంగళవారం బయ్యారం స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ సమాజంలో అందరూ విద్యావంతులు కాలేరని పెద్దపెద్ద శాస్త్రవేత్తలే ఎన్నోసార్లు విఫలమయ్యారన్నారు. పదో తరగతిలో ఫెయిల్ కావడం మీ మేధస్సుకు పరీక్ష కాదని దానిని చిన్న పొరపాటుగా చిరునవ్వుతో స్వీకరించాలన్నారు. చదువుపై శ్రద్ధపెట్టి మరోసారి ప్రయత్నం చేయాలి గాని మానసికంగా కృంగిపోవద్దని విద్యార్థులకు హితవు పలికారు. చనిపోతే మనిషి జీవితానికి, తమను కన్న వారి జీవితాలకు సార్ధకత ఉండదని మానవ జీవితంలో గెలుపొటములు సహజం అన్నారు. ఒక్క ఓటమి వంద విజయాలకు నాంది అన్నారు. విద్యార్థులు ఎవరు కూడా అసహనంతో ఆత్మహత్యల వైపు ఆలోచించవద్దని సూచించారు. ఈ సందర్భంగా మండలంలో పదొవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# కేసిఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలి



మహబూబాబాద్,ఏప్రిల్30,ప్రభాతవార్త

గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత మొదటిసారిగా లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి హోదాలో కేసిఆర్ మహబూబాబాద్‌కు తొలిసారిగా రానున్న నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలుకాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎంపి అభ్యర్థి మాలోతు కవిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి ఇందిరాగాంధీ సెంటర్ వరకు రోడ్‌షో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో మహబూబాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీమంత్రి సత్యవతిరాథోడ్, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, యాళ్ల మురళిధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యాకుబ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల జయభేరి







మహబూబాబాద్,ఏప్రిల్30,ప్రభాతవార్త

గత మార్చి, ఏప్రిల్ నెలలో జరిగిన పదొవ తరగతి ఫతితాలను మంగళవారం విడుదల చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదొవ తరగతి ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా 94.62శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 12వ స్థానంలో నిలిచిందన్నారు. జిల్లాలో మొత్తం 8178మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 7738మంది ఉత్తీర్ణత సాదించారని తెలిపారు. రికౌంటింగ్‌కు ప్రతి సబ్జెక్టుకు రూ.500 ఫీజు ఉంటుందని తెలిపారు. రీ వెరిఫికేషన్ చేయించుకునే వారు ఆన్‌లైన్‌లో అప్లికేషన్ చేసుకొని విద్యాశాఖ కార్యాలయలంలో ప్రతి సబ్జెక్టుకు రూ.1000 చొప్పున చెల్లించాలన్నారు. అదేవిధంగా జూన్ 6నుండి 13వరకు అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఉత్తమ సేవలు సమాజంలో నిలిచిపోతాయి



గార్ల, ఏప్రిల్30 ప్రభాతవార్త:

విధి నిర్వహణలో ప్రజలకు అందించిన ఉత్తమ సేవలు సమాజంలో నిలిచిపోతాయని ఎంపిడిఓ మంగమ్మ అన్నారు. గార్ల మేజర్ గ్రామపంచాయితీ కార్యదర్శి కర్రు. కుమారస్వామి పదవీ విరమణ కార్యక్రమాన్ని మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతు ప్రతి ఉద్యోగికి ఉద్యోగరిత్య పదవి విరమణ అనేది సర్వసాధారణం, ఉద్యోగులు తమ విధులు అంకితభావంతో నిర్వహించినాడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. అందుకు ప్రతి ఒక్కరు విధులు సక్రమంగా నిర్వహిస్తు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మేజర్ పంచాయితీలో పలు సమస్యలపై సమాచారం ఇవ్వగానే తక్షణమే స్పందించే గుణమున్నదని, ప్రజాసమస్యల, పరిసరాల పరిశుభ్రత పంచాయితీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేవారని కొనియాడారు. అనంతరం కార్యదర్శి కుమారస్వామి దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ సుధాకర్, పంచాయితీ కార్యదర్శులు, మాజీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఉపసర్పంచ్ కందునూరి ఉమా మహేశ్వరావు, వివిధ రాజకీయపార్టిల నాయకులు, పంచాయితీ సిబ్బంది, తదితరులున్నారు.

## జీరో నుండి నూరుశాతం ఉత్తీర్ణతకు కృషి

గార్ల, ఏప్రిల్30 ప్రభాతవార్త:

పెద్దకిష్టాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. గత యేడాది 10వ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత జీరో శాతానికి పడిపోవడంతో ఈయేడాది ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద వహించారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి జీరోకి పడిపోయిన ఉత్తీర్ణత శాతాన్ని ఎట్టకేలకు నూరు శాతానికి తీసుకరావడానికి కృషి చేశారు. 16మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 16మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. ఎం.బిందు 8.3జీపిఏ, ఎన్. నక్షత్ర, ఎ. గణేష్ 8.2జీపిఏ, కె. నవ్యశ్రీ, బి.గోపిసింగ్ 7.5జీపిఏ సాధించి పాఠశాలలో టాపర్‌గా నిలిచారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతో , విద్యార్థుల హర్షంవ్యక్తం కృతజ్ఞతలు తెలిపి, విద్యార్థులను అభినందించారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

# ఇనూరెన్స్ చెక్కు అందజేత

బయ్యారం,ఏప్రిల్30,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యునిగా ఉండి 59సంవత్సరాల లోపు చనిపోయిన వారికి గ్రూప్ ఇన్సూరెన్స్ కింద రూ.50వేల నగదును బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి చేతుల మీదుగా ఇర్సులపురం గ్రామానికి చెందిన సంకపల్లి యాకుబ్‌రెడ్డి బార్య సంకపల్లి విజయలక్ష్మికి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్లు ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, కళింగరెడ్డి, రైతులు నర్సయ్య, వెంకటపతి, సంఘం సీఈవో, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బందికి అవగాహన సదస్సు

మరిపెడ,ఏప్రిల్30,ప్రభాతవార్త




విద్యుదాఘాతంపై విద్యుత్‌సిబ్బందికి అవగాహన సదస్సు, శ ఇక్షణ తరగతులను మరిపెడ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని విద్యుత్‌పై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సదస్సులో డిటి టెన్నికల్ డిఈ సునిత, తొర్రూరు డిఈ మధుసూదన్, ఏడిఈ లోక్‌నాథ్‌రెడ్డి, సబ్‌డివిజన్ ఏఈలు, సబ్ ఇంజనీర్లు, ఫోర్మెన్‌లు, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్‌లు, ఎల్.ఐలు, లైన్‌మెన్‌లు, జెఎల్ఎంలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశిలన

ఆత్మకూరు,ఏప్రిల్30,ప్రభాతవార్త,

పార్లమెంట్ ఎన్నికలకు పగడ్బందిగా ఏర్పాట్లు చేయాలని ఎన్నికల పరిశీలకులు బండారి స్వాగత్ రణవీర్‌చంద్ర అధికారులకు అదేశించారు. మంగళవారం ఆత్మకూరు మండలంలోని అక్కంపేట, నీరుకుళ్ల గ్రామాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను స్వాగత్ రణవీర్‌చంద్ర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బగా ఎన్నికలు సజావు జరిగేందుకు తీసువాల్సిన చర్యలను అధికారులకు వివరించారు. ఓటింగ్ శాతం పెంచేవిధంగా అవగాహన కల్పించాలని సమన్వయంతో పని చేసి ఓటింగ్‌కు ఏర్పాట్లు మంచిగా చేయాలని సూచించారు. అనంతరం మండలంలోని కటాక్షాపూర్ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును స్వాగత్ రణవీర్‌చంద్ర పరిశీలించారు. తనిఖీల వివరాలను అధికారులను అడిగి తెలసుకున్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏసిపి కీషోర్‌కుమార్, ఆర్డివో నారాయణ, ఆత్మకూరు సిఐ క్రాంతికుమార్, మండల అధికారులు పాల్గోన్నారు.



# బిజెపి,కాంగ్రెస్ పార్టీల తప్పుడు ఆరోపణలు తిప్పి కొట్టాలి

**తొర్రూరు,ఏప్రిల్ 30,ప్రభాతవార్త**

అబద్దపు ప్రచారలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బిజెపి,కాంగ్రెస్ పార్టీల తప్పుడు ఆరోపణలను తిప్పికొట్టాలని అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్‌లో పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్,సోషల్ మీడియా విద్యార్థి విభాగం విస్తృత స్థాయి సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సోమల్ మిడియా కోఆర్డినేటర్ వై సతీష్ రెడ్డిలు హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ ఆవిష్కరణలో అత్యంత ప్రభావంతమైన ఆవిష్కరణ స్మార్ట్ ఫోన్ అని తెలిపారు.నేటి డిజిటల్ యుగంలో మిడియా కంటే శక్తి వంతంగా సోషల్ మిడియా అవతరించిదని మిడియా చేరుకోలేని ప్రాంతాల్లో సహితం సోషల్ మీడియా చేరుకోగలుగుతుందని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను మరింత పదునుగా చురుకుగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ప్రతి పోస్టు ఆయా గ్రామాల,మండలాల గ్రూపులకు సెండ్ చేయాలని తెలిపారు.ప్రతి గ్రామంలో వాట్సాప్ గ్రూపులు, ఫెస్బుక్,



ఇంస్టాగ్రామ్,సోషల్ మిడియాల ద్వార ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలో్లకి తీసుకెళ్ళాలని అన్నారు.బిజెపి,కాంగ్రెస్ పార్టీల తప్పుడు ఆరోపణలకు సరైన సమాధానం ఇవ్వాలని లేకపోతే ప్రజలు నమ్మే అవకాశం ఉందని దానికి అనుగుణంగా వాళ్ళ ఆరోపణలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఎంపీ అభ్యార్థి డాక్టర్ సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారి మెజార్టితో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యాక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్యా, జడ్పిటీసీ మంగళపల్లి శ్రీనివాస్,ఈదూరి ఐలయ్యా, గాంధీనాయక్,వివిధ మండలాల అధ్యక్షులు,యూత్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివిలో 100శాతం ఉత్తీర్ణత : ప్రిన్సిపాల్ సుమలత

**నెల్లికుదురు,ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 100శాతం విద్యార్ధులు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఇల్లందుల సుమలత తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.... 2023.. 24 విద్యాసంవత్సరంనకు గాను పాఠశాల నుండి 39మంది బాలికలు 10వ తరగతి పరీక్షలకు హాజరుకాగా,39మందికి 39మంది ఉత్తీర్ణులై 100శాతం ఫలితాలు రావడం పట్ల పాఠశాల బృందంతోపాటు విద్యార్ధినిలను అభినందించారు.కాగ పాఠశాలలో 9.2 జిపిఏతో జి సునిత,జి అనుషలు పాఠశాల మొదటిస్దానంలో నిలిచారన్నారు.

**ఇనుగుర్తిలో...**

ఇనుగుర్తి : మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల 10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి మండలంలో అగ్రబాగాన నిలిచినట్లు ప్రిన్సిపాల్ బాగ్యం తెలిపారు.కాగ 10/10 జిపిఏతో కొనకాటి మేఘనలతోపాటు 9.7 జిపిఏతో ముగ్గురు,9.5జిపిఏతో ఇద్దరు,9.2 జిపిఏతో మగ్గురు,9 జిపిఏతో ఆరుగురు పాఠశాలలో ముందుస్దానంలో,80మందికి గాను 76మంది



విద్యార్ధినీలు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.

# తొర్రూరు వార్త

# ప్రభుత్వ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత ఫలితాలు

**పర్వతగిరి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

పదోతరగతి వార్షిక ఫలితాలు మంగళవారం ప్రకటించగా పర్వతగిరి మండలంలోని మూడు ప్రభుత్వ పాఠశాలల్లో 100 ఉత్తీర్ణత ఫలితాలను సాధించినట్లు ఎంఇవో చదువుల సత్యనారాయణ పేర్కొన్నారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు జడ్పీహెచ్ఎస్ గుంటూరుపల్లి, జడ్పీహెచ్ఎస్ చౌటపల్లి, జడ్పిహెచ్ఎస్ గోపనపల్లి, ప్రైవేటు పాఠశాలల్లో ఆర్‌డీఎఫ్ కల్లెడ, లయోలా పర్వతగిరి, విజ్ఞాన భారతి చింతనెక్కొండ పాఠశాలలు సైతం వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వారు పేర్కొన్నారు. ఆర్‌డీఎఫ్ పాఠశాలకు సంబంధించి విద్యార్థి మోడల్ స్కూలుకు చెందిన బానోతు కుమారస్వామి, అనే విద్యార్థి 9.3 జీపీఏ, జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలకు చెందిన బి.శృతి అను విద్యార్థి 9.2 జీపీఏ సాధించడం జరిగింది. ప్రైవేటు పాఠశాలకు సంబంధించి ఆర్‌డీఎఫ్ కల్లెడ పాఠశాలకు చెందిన ఎస్.రాజేష్, అనే విద్యార్థి 10 జీపీఏ సాధించారు. మండలంలో మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు 9.2 జీపీఏను సాధించడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయ బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

# సొంత గూటికి చేరిన వార్డు అధ్యక్ష కార్యదర్శులు



**పరకాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు బండి వెంకటేష్, గందె అనిత కాంగ్రెస్ పార్టీ వీడి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన అనంతరం వారు మాట్లాడుతూ కొందరి మాయ మాటలు నమ్మి కాంగ్రెస్‌లో చేరి తప్పుచేశామని తెలిపారు. పదేళ్లఓల బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించి, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మారపల్లి సుధీర్‌కుమార్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. కేసిఆర్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను పూర్తిగా ప్రజల వద్దకు తీసుకెళ్లి వారిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపికి ప్రజలు బుద్ది చెపుతారన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు ఇద్దరు బిఆర్ఎస్ పార్టీకి మోసం చేశారని ఆరోపించారు. కేసిఆర్ నాయకత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒకటి కూడా నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు. బిజెపి మతాన్ని అడ్డుపెట్టుకొని ఓటు అడగడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. బిజెపి కేంద్రం నుండి ఎన్ని నిధులు తీసుకొచ్చారో ప్రజలకు చెప్పాలన్నారు.

**-బిఆర్ఎస్‌లో చేరిన బిఎస్‌పి మండల అధ్యక్షుడు**

పరకాల మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన బిఎస్‌పి మండల పార్టీ అధ్యక్షులు పెండెల మహేందర్ ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి డాక్టర్ మారపెల్లి సుధీర్‌కుమార్ గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మహేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘ నాయకుడికి ఘన సన్మానం

**ప్రభాతవార్త-బాలసముద్రం:**

టిఎస్ ఆర్టీసి వరంగల్ వన్‌డిపోలో మంగళవారం పదవీ విమరణ పిందిన కార్మిక సంఘం నాయకుడు కుందూరు నరసింహారెడ్డి(ఎ.ఎన్‌రెడ్డి)కి ఘనసన్మానం జరిగింది. 1989లె కండక్టర్‌గా నర్సంపేట డిపోలో జాయిన్ అయిన కే.ఎన్‌రెడ్డి 23 సంవత్సరాలు 2012 వరకు నర్సంపేట డిపోలో కండక్టర్‌గా పనిచేశారు. మూడు నెలలు హన్మకొండ డిపోలో 1992లో పనిచేశారు. 12 సంవత్సరాలు వరంగల్ వన్‌డిపోలో పనిచేయడం జరిగింది. ఆర్టీసి మొత్తం 35 సంవత్సరాలు సర్వీస్ చేశారు. కే.ఎన్‌రెడ్డి స్వగ్రామం నర్సంపేట దగ్గర గూడూరు మండలం భూపతిపేట స్వగ్రామం నర్సంపేట డిపోలో కార్మిక సంఘ నాయకుడిగా వివిధ హోదాల్లో పనిచేశారు. నర్సంపేట డిపోలో నేషనల్ మజ్దూర్ యూనియన్‌లో క్రీయాశీలక కార్యకర్త మొదలు డిపో అధ్యక్ష కార్యదర్శి పదవులు చేసి అనేక మంది కార్మికుల సమస్యల సాధనలో తీవ్రమైన కృషి చేశారు. మేనేజ్మెంట్‌కు కార్మికులకు మధ్య వారథిగా అనేక సమస్యలు పరిష్కరించారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన వంతు కర్తవ్యాన్ని ముందుండి నడిపిన కే.ఎన్‌రెడ్డి అశ్వద్దామరెడ్డి నాయకత్వంలో ఏర్పాటైన తెలంగాణ మజ్దూర్ యూనియన్‌లో డిపో అధ్యక్ష పదవీ మొదలు వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసే అనేక మంది కార్మికుల సమస్యలు పరిష్కరించారు. సుమారు 34 సంవత్సరాలు కండక్టర్‌గా పనిచేసిన కేఎన్‌రెడ్డి, ఏడీసీగా పదోన్నతి పొంది గత 15 నెలలుగా వరంగల్ వన్ డిపోలో ఏటిసిగా పనిచేస్తూ మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో వివిధ డిపోల నుండి వచ్చిన అభిమానులు కార్మిక సంఘం నాయకులు, వరంగల్ వన్ డిపో యావత్



కార్మిక సంఘం నాయకులు కార్మికులు కేఎన్‌రెడ్డిని ఘనంగా సన్మానించి కేయన్‌రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు అధ్యక్షతన వహించి కెఎన్‌రెడ్డి సేవలను కొనియాడారు. మెదక్ ఏవో రాజకృష్ణరెడ్డి, ఆర్టీసి కార్మిక సంఘం నాయకులు పిఆర్‌రెడ్డి, బిఎన్‌రావు, టి.శ్రీనివాస్, గంభీర్‌రెడ్డి, కొల్లేటి కిరణ్, ఎంఎస్‌రావు, సాంబయ్యా, మదు, ఏపీరావు, జీఆర్ స్వామి, ఎల్లయ్యా, ఎస్ఆర్ కుమార్ తదితరులు కేఎన్‌రెడ్డి సేవలను కొనియాడారు. ఈసందర్భంగా పదవీవిరమణ పొందిన కేఎన్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసిలో 35 సంవత్సరాలు పనిచేశానని నా వెంటే ఉండి నాకు పూర్తి సహకరించింది నాభార్య శ్రీదేవి అని అన్నారు. నాకు సహకరించిన కార్మిక నాయకులకు, కార్మికులకు అందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే డిపోలో మరొక ఏడి పిసాయిల్, కూడా పదవీవిమరణ పొందారు. ఈ కార్యక్రమంలో మెదక్ టిఎస్ఆర్టీసి ఏవో రామకృష్ణరెడ్డి, ఎంఎఫ్ శ్రీనివాస్, టి.ఐ2, టిఐ3లతో పాటు, ఏడీసీలు కంట్రోలర్లు, సెక్యూరిటీ సిబ్బంది కండక్టర్లు, డ్రైవర్లు, గ్యారెజ్ సిబ్బంది తదితరులు కేఎన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.

# మ్యాగజిన్ లోగో లాంచ్‌చేసిన డైరెక్టర్ తరుణ్ భాస్కర్




**పోచమ్మ మైదాన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

వహక డిజిటల్ మ్యాగజిన్ లోగోను డైరెక్టర్ తరుణ్ భాస్కర్ తల్లి ఫిదా మూవీ ఫేం గీత భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గీత భాస్కర్ మాట్లాడుతూ ముందుగా వహక టీం శ్రీధర్ రెడ్డి, నాగార్జునకు ధన్యవాదాలు తెలిపారు. వాహక అర్ధాన్ని వివరించారు. వరంగల్, హన్మకొండ, ఖాజీపేట అంటే తమ ఊరు మ్యాగజన్ పేరు చాలా విన్నూతంగా ఉందని పేర్కొన్నారు.

ఈ లోగోను తన చేతుల మీదుగా బ్రాండ్ లోగో లాంచ్ చేయడం సంతోషంగా ఉందన్నారు. అంతేకాక వహక డిజిటల్ మ్యాగజైన్‌లో క్యాటగిరీలు ఉమెన్ ఎపవర్‌మెంట్, ఇన్‌ఫ్యూయెన్సర్, లైఫ్ స్టైల్, ఎడ్యుకేషన్, హెల్త్‌కేర్, ఈవెంట్స్, ట్రావెల్స్, ఫుడ్, హస్పిటాలిటీ, ఎంటర్‌టైన్‌మెంట్ వంటి ముఖ్యమైన అంశాలు ఆర్టికల్స్ రూపంలో ఉంటాయని పేర్కొన్నారు. అతిత్వరలో లాంచ్ అవబోతున్న ఈ డిజిటల్ మ్యాగజైన్ గ్రేటర్ వరంగల్ నగర ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. నగర ప్రజలు మ్యాగజైన్ వారికి సహకరించాలని కోరారు.

# మండల టాపర్లుగా జ్యోతిబాపూలే బాలికలు

*గూడూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

రాష్ట్ర విద్యాశాఖ మంగళవారం విడుదల చేసిన ఎస్ఎస్‌సి ఫలితాల్లో గూడూరు మండలానికి సంబంధించి జ్యోతిబాపూలే బాలికల గురుకులానికి చెందిన ఇద్దరు బాలికలు 10 జిపిఎ సాధించి మండల టాపర్లుగా నిలిచారు. మండలంలోని వివిధ యాజమాన్యాలకు చెందిన 14 పాఠశాలల నుండి 491 మంది విద్యార్థులు మార్చిలో ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరు కాగా అందులో 485 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండలంలోని మర్రిమిట్టలో గల జ్యోతిబాపూలే బాలికల విద్యాలయానికి చెందిన ఎ శృతి, ఎ సుప్రియలు 10/10 జిపిఎ సాధించి మండల టాపర్లుగా నిలిచారు. మరో నలుగురు బాలికలు 9.8 జిపిఎ సాధించారు. మండలంలోని 14 పాఠశాలల్లో 5 పాఠశాలలు మినహా మిగతా పాఠశాలలన్నీ నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఇందులో గూడూరు(బి), గూడూరు (జి), అయోధ్యాపురం, తీగలవేణి, మచ్చర్ల హైస్కూల్స్, ఎంజెబి, దామరవంచ



గురుకులం, మట్వాడ, గూడూరు ఎహెచ్ఎస్‌లు, అరవింద విద్యాలయం ఉన్నాయి. ఎస్ఎస్‌సి పరీక్షలు రాసిన వారిలో నలుగురు బాలురు, ఇద్దరు బాలికలు ఫెయిల్ అయ్యారు.

# అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన ఆర్‌జెడి

*గూడూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలను వరంగల్ రీజన్ ఆర్‌జెడి ఝాన్సీతో పాటు రాష్ట్ర అధికారుల బృందం సందర్శించింది. ఈమేరకు ఆయా కేంద్రాల పనితీరును, అమలవుతున్న పథకాల తీరును పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేసారు. మండలంలోని భూపతిపేట, కొత్తపల్లి, తార్యానాయక్‌తండా, గూడూరు-2, పాల్తియాతండా, ఏపూరు, శివనాయక్‌తండా అంగన్వాడీ కేంద్రాలను వీరు సందర్శించారు. నూతనంగా అమలు చేస్తున్న జిఎండి నిర్వహణ ప్రగతి, పిల్లల పెరుగుదల నిర్వహణ, సర్వేలు, పూర్వ ప్రాథమిక విద్య అమలు తదితర అంశాలపై క్షుణ్ణగా వివరాలు సేకరించారు. ఈ సందర్శన కార్యక్రమంలో ఆర్‌జెడితో పాటు రాష్ట్ర బృందం అధికారులు ప్రదీప్, శివ, ప్రాజెక్టు సూపర్వైజర్లు పాల్గొన్నట్లు సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ విలేకరులకు తెలిపారు.

# స్వేచ్ఛాయుత, ప్రశాంతత వాతావరణంలో ఎన్నికల నిర్వహించాలి

**- సివిజిల్ ఆప్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలి**

**- పార్లమెంట్ నియోజకవర్గ పోటీ చేసే అభ్యర్థుల పేర్లు, గుర్తులు ఖరారు.**

**- ఓటు శాతం పెంచేదుకై మే 5న హన్మకొండ, వరంగల్ జిల్లాల ఆధ్వర్యంలో 5కె రన్**

**- కౌంటింగనకు ఏనుమాముల మార్కెట్ యార్డ్‌లోని 17,18,19 నెంబర్ల గోడౌన్‌లలో ఏర్పాట్లు**

**- ఎన్నికల ఏర్పాట్లను వివరించిన రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావిణ్య**

*వరంగల్ కలెక్టరేట్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:*

పార్లమెంట్ ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకొంటున్నామని 15 వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావిణ్య పేర్కొన్నారు. మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ...15 వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ఖరారైనాయని, వారికి గుర్తులు కూడా కేటాయించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి 58 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా 48 అభ్యర్థుల నామినేషన్లు ఆమోదదించగా 6 గురు అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరించుకోగా, పోటీలో 42 మంది ఎన్నికల బరిలో ఉన్నారని, వారికి ఎన్నికల పోటీ చేసే గుర్తులను కూడా కేటాయించడం జరిగిందన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం గల 1900 పోలింగ్ కేంద్రాలకు ప్రతి పోలింగ్ కేంద్రానికి మూడు ఈవీఎంల చొప్పున ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 2024 ఏప్రిల్ 26 తుది ఓటర్ల జాబితా ప్రకారం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 18,24,466 ఓటర్లు, 1,026 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని అన్నారు. 1900 పోలింగ్ కేంద్రాలలో దివ్యంగులు, సౌకర్యవంతంగా ఓటు వేసేలా అన్ని సౌకరానయలు కల్పించడం జరిగిందని, దీనికి తోడుగా పార్లమెంట్ పరిధిలో గల 7 అసంబ్లీ సెగ్మెంట్లలో యువ, దివ్యంగ,మహిళ మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా 247 సమస్యాత్మకంగా గుర్తించి, 1309 పోలింగ్ కేంద్రాల బయట సీసీటీవి కవరేజ్, 497 మైక్రో అబ్జర్వర్లు, అధిక భద్రత సిబ్బంది ద్వారా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మే 13వ తేదీన జరిగే పోలింగ్‌కు సుమారు 8685 మంది పోలింగ్ సిబ్బందిని




కేటాయించి మొదటి శిక్షణ, రండమైజేషన్ పూర్తయిందని, రెండవ రండమైజేషన్ చేసి నియోజకవర్గాల స్థాయిలో రెండవ దఫా శిక్షణ నిర్వహించి 3వ రండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాల వారిగా సిబ్బందని కేటాయిస్తామని చెప్పారు. మోడల్ కూడా కండక్ట్‌ను పకడ్బందీగా కేటాయిస్తామని చెప్పారు. కండక్ట్‌ను పకడ్బందీగా అమలు చేస్తూ నియోజకవర్గంలోని 7 అసంబ్లీ సెగెనమంట్లలో 21 ఎఫ్, ఎస్టి, 21 ఎస్ఎస్టి, 8 విఎస్టి, 11 విఎస్టి బృందాల ద్వారా నిత్యం నిఘా ఉంచడం జరుగుతున్నదని, ఎన్నిక కోడ్ అమలైనప్పటినుండి ఒప్పటివరకు రూ. 6 కోట్ల 33 లక్షల 31 వేల 72, విలువగల నగదు, బంగారం, గాంజా, లిక్కర్ ఇతర వస్తువులను చేయడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన 385 మందిపై ఎఫ్ఐఆర్లు నమోదు చేయడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా జిల్లా కలెక్టరేట్లో సమగ్ర కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని, 1950 టోల్ ఫ్రీ నెంబర్‌కు 143 ఫిర్యాదులు రాగా, సివిజిల్ ద్వారా 41, సోషల్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా 1, రాతపూర్వకంగా 3, ఎన్‌జిఎస్ పోర్టల్ ద్వారా మొత్తం 817 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించడం జరిగిందన్నారు. ఏప్రిల్ నెల 25 నఉండి బిఎల్‌వోల ద్వారా ఇం టిం టికి ఓటర్ సమాచార స్లిప్స్ పంపిణీ చేస్తున్నట్లు ఓటర్ స్లిప్‌లలో ఓటరు తన ఓటు హక్కును ఏ పోలింగ్ స్టేషన్‌కు వెళ్లి వినియోగించుకోవాలో మ్యాప్, లోకేషన్ సమగ్ర సమాచారం అందులో ఉంటుందని, మే 8వ తేదీలోగా స్లిప్ల పంపిణీ జరిగి ప్రతి ఓటర్‌కు చేరేలా జిల్లా స్థాయి అధికారులను నియమించి పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ ద్వారా ఎలక్ట్రానిక్, కేబుల్ ఇతర ప్రసార మాధ్యమాల్లో ప్రసారానికి ముందస్తు అనుమతి పొందాలని, పోలింగ్‌కు రెండు రోజుల ముందు వివిధ దినపత్రికలో ప్రచురితమయ్యే అడ్వేర్టైజ్మెంట్‌లకు ముందస్తు అనుమతి పొందాలని, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని 127 ఏ ప్రకారం కరపత్రాలు, గోడ పత్రికలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు ముద్రించే వాటిపై తప్పనిసరిగా పేరు, చిరునామా, ప్రతుల సంఖ్య, ప్రింటర్ పేరు వాటిపై తప్పనిసరిగా పేరు, చిరునామా, ప్రతుల సంఖ్య, ప్రింటర్ పేరు వాటిపై ఉండాలని సూచించారు. వీరు ఓటు హక్కు వినియోగించుకొనుటకు ఎన్నికల సంఘం ప్రత్యేక సిఎల్ మంజూరు చేసిందని తెలిపారు. ఈ సమావేశంలో సహాయ ఆర్ఓ, డిఆర్ఓ శ్రీనివాస్, జిల్లా పౌర సంబంధాల అదికారి ఆయుబ్ అలీ, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వన్నారాయణ, వరంగల్ జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# పోలీసు ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

*కొత్తగూడ ఏప్రిల్ 30 ప్రభాతవార్త*




రోజు రోజుకు సూర్యభింబం ఉడుకుతూ ప్రజల గొంతులు ఆరిపోతున్న క్రమంలో పోలీసు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మట్టి కుండల్లో త్రాగునీరు ఏర్పాటు చేసి చలివేంద్రాన్ని గూడూరు సిఐ బాబురావు ప్రారంభించారు.పోలీసు ఏర్పాటు చేసిన చల్లని నీటితో బాటసారుల దప్పికను తీర్చుకోవాలని కోరారు.అన్న దానం కన్న ప్రాణధానం మిన్న అని అన్నారు.అనంతరం మండలంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి రాబోయే పార్లమెంట్ ఎలక్షన్స్ ప్రశాంత వాతావరణంలో జరగడానికి గ్రామ ప్రజలకు తగు సూచనలు అందించడం జరిగింది.పోలీసులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటారని స్వేచ్ఛయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకొని ఎన్నికలు సజావుగా జరగడానికి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై దిలీప్.గంగారం ఎస్సై రవికుమార్ సిఆర్‌పిఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.

# పదోవ తరగతిలో మండల టాపర్లు

**మండలంలో ఎస్ఎస్‌సి లో 81 శాతం ఉత్తీర్ణత**

**వందశాతం ఉత్తీర్ణత పొందిన పాఠశాలలు మూడు**

*కొత్తగూడ ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ఎస్‌సి ఫలితాలను విడుదల చేయగా కొత్తగూడ మండలంలో విద్యార్థులు 254 ఉండగా 205 మంది 81 శాతం ఉత్తీర్ణత సాదించడం జరిగింది.వందశాతం ఉత్తీర్ణత సాదించిన పాఠశాలలు కస్తూర్భా విద్యాలయం పోలారం,గిరిజన బాలికల గురుకులం గాంధీనగర్,ఆశ్రమ గిరిజన బాలుర ఉన్నత పాఠశాల సాధిరెడ్డిపల్లి ఉన్నాయి.మండల టాపర్ ఎదుల్లపల్లి జెడ్పీఎస్ పాఠశాలకు చెందిన కూస నవ్య 9.2 మార్కులు సాదించగా ఎంఎన్ఓ గుమ్మడి లక్ష్మినారాయణ,ముల్కం వీరస్వామీ,వెంటేశ్వర్లు కలిసి నవ్యకు శాలువ కప్పి స్వీట్ తీనిపించి అభినందించారు.గురుకుల ప్రిన్సిపాల్ డి విజయ ఉన్నారు.

# పదోతరగతి లో గంగారం మండల శరణ్య 9.2

*గంగారం ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



మండలంలోని కస్తూర్భా పాఠశాల లో పదోతరగతి చదు వుత న్న శరణ్య పదోతరగతిలో 9.2 ఉత్తీర్ణత సాదించి మండల టాపర్ గా నిలిచింది.సొంత గ్రామం ఖానాపురం మండలం మంగళ వారు పేట గ్రామనికి చెందిన నా ర్లప పురం శ్రీను,రాజేశ్వరి దంపతుల కుమార్తే శరణ్య కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# పదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు

**-ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశకు గురికాకుండా మళ్ళీ ప్రయత్నించి విజయం సాధించాలి.**

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు**

*కాటారం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

మంగళవారం వెలువడిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పదవ తరగతి పరీక్షలో ఫెయిల్ అయిన వారు నిరాశకు గురి కాకుండా తిరిగి మళ్ళీ ప్రయత్నించి విజయం సాధించాలి అని, మీరు చదువే చదువు సమాజానికి సమాజ అభివృద్ధికి ఉపయోగపడేలా చద వాలని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. ఉన్న తమైన చదువులు బంగారు భవి ష్యత్‌కు బాటలు వేసుకోవాలని, దేశ భవిష్యత్ ఈనాటి విద్యార్థిని విద్యార్థులపై ఆధార పడి ఉందని, మీ తల్లిదండ్రులు మీ పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు సూచించారు.



# ఎన్నికల ఖర్చును తప్పక నమోదు చేయాలి

**-జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,ఏప్రిల్30,ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చును తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్‌రాజ్, వ్యయ పరిశీలకులు ఉమాకాంత దృపాటి, రాంకుమార్ గోపాల్, పోలీస్ అబ్జర్వర్ చరణ్‌సింగ్‌ల సమక్షంలో ఎన్నికల పోటిలో ఉన్న అభ్యర్థులు, వారి ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అబ్జర్వర్లు మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాలు కచ్చితంగా పాటించాలని, ఎఫ్‌ఎస్‌టి, కేంద్ర బలగాలతో చెక్ పోస్టుల వద్ద నిరంతరం పటిష్ట బందోబస్తు నిర్వహిస్తుంటారని సర్టిఫికేషన్ అను మతులను నిర్ధారిత సమయంలో పొందాలని తప్పకుండా ఎన్నికలకు



సంబందించిన ప్రతీ ఖర్చును రిజిస్టర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్‌వత్స వ్‌టోప్పో, ఎం.డేవిడ్, మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు రద్దు చేస్తుంది

మొదటి పేజి తరువాయి

అక్కంపేట గ్రామాన్ని జయశంకర్ సార్ జ్ఞాపకార్థంగా రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. టిఆర్‌ఎస్ బిజెపి రెండు పార్టీలు ఒకటేనని, బిజెపి అభ్యర్థులను గెలిపించడం కోసం అమాయకులనర బిఆర్‌ఎస్ అభ్యర్థులుగా బరిలో దించారనేఇ అన్నారు. బిఆర్‌ఎస్ కు ఓటేస్తే బిజెపికి ఓటు వేసినట్టేనని ఆ ఓటు మునిగిపోతుందని అన్నారు. ఖమ్మం మీటింగ్ లో కెసిఆర్ టిఆర్‌ఎస్ కు 12 సీట్లు వస్తాయని దేశంలో హంగు ప్రభుత్వం వస్తే నామ నాగేశ్వరరావు ముఖ్యమంత్రి అయతాడని చెప్పడం అర్థంలేనిదని అన్నారు. ఆయన మాటలు చూస్తే బిజెపితో టిఆర్‌ఎస్ అంతర్గత ఒప్పందం చేసుకున్నట్లు స్పష్టమవుతుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో కార్యకర్తల బాధ్యత తీయలేదని అన్నారు. జరుగబోయే ఫైనల్స్ లో మోదిని ఓడించి కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని అన్నారు. వరంగల్ కు ఔటరన రింగ్ రోడ్డు రాలేదని, రావలసిన ఎయిర్పోర్టును మోడీ అడ్డుకున్నారని ప్రశ్నిస్తే నాపై అక్రమ కేసులు పెట్టారని అన్నారు. కెసిఆర్ ఆత్మ మోడీని





అవహించిందని ఉద్యమాలు చేస్తే అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. మీరు నా వెంట ఉంటే పోరాటాలు చేస్తానని అన్నారు. గుజరాత్ పెత్తనమా తెలంగాణ పౌరుషమా అని బిజెపి నాయకులకు సవాల్ విసిరారు. ఈ ఎన్నికలు గుజరాత్ పెత్తనానికి తెలంగాణ పౌరుషానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు అని పేర్కొన్నారు. ఢిల్లీ పోలీసులను కాదు సరిహద్దుల్లో సైనికులం తెచ్చుకో భయపడేది లేదని అన్నారు. బిజెపిని గెలిపిసేత రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లను రద్దు చేయాలని కుట్ర పన్నుతున్నారని అన్నారు. రిజర్వేషన్లను తెచ్చింది కాంగ్రెస్ పార్టీ నేనని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంనే బీసి ముఖ్యమంత్రి కి బీసి జన గణన చేసి నిధులు కేటాయించి, రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని అన్నారు. బిజెపితో చీకటి ఒప్పందం చేసుకున్న కేసిఆర్ ఎన్నికల తర్వాత బిజెపితో పొత్తు పెట్టుకోబోతున్నాడని అన్నారు. వరంగల్ అభివృద్ధి జరగాలంటే కడియం కావ్యను అధిక మెజార్టితో గెలిపించాలని, రెండు లక్షల మెజార్టిని ఇవ్వాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, దానసరి అనసూయ, శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నాగరాజు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి,వరంగల్ మేయర్ స్వర్ణక్క, కూడా చైర్మన్ ఎన్నికల వెంకట్రాంరెడ్డి, ట్రేడ్ యూనియన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, సిపిఐ కేంద్ర కమిటి సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దోమ్మటి సాంబయ్య, ఓబీసి సెల్ జాతీయ చైర్మన్ కత్తి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.





# టెన్త్ ఫలితాల్లో నాల్గవస్థానంలో నిలిచిన జనగామ

**- ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందనలు తెలిపిన కలెక్టర్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో జనగామ జిల్లా 98.16శాతం ఫలితాలతో రాష్ట్రంలో నాల్గవ స్థానంలో నిలిచింది. ఈసందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి, సిబ్బంది మంగళవారం జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పదవ తరగతి ఫలితాలపట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, సిబ్బందికి, జిల్లాలోని పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు అభినందనలు తెలియ చేశారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో కూడా ఉత్తమ ఫలితాలు సాధిం చేలా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. జనగామజిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలకు బాలురు 3152మంది పరీక్షలు రాయగా, అందులో 3076మంది ఉత్తీర్ణతతో (97.59శాతం) సాధించారు. అలాగే బాలికలు 3540మంది పరీక్షలకు హాజరుకాగా, 3493మంది బాలికలు ఉత్తీర్ణతతో (98.67 శాతం) సాధించారు. మొత్తం 6692మంది హాజరుకాగా, అందులో 6569మంది ఉత్తీర్ణత (98.16శాతం) సాధించి రాష్ట్రంలో నాల్గవ స్థానంలో నిలిచారు.

# పరిపాలన వైపు అడుగులు వేస్తున్న కాంగ్రేస్ ప్రభుత్వం

**ములుగు జిల్లా తరలింపు పూర్తి దుష్ప్రచారం**

**పోరాటాల ద్వారా సాధించుకున్న ములుగు జిల్లాను ఎంతగానో అభివృద్ధి చేసుకుందాం**

**రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క**

*ములుగు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ ఫలాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వ హయాంలో రైతులకు రుణమాపీ, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ ఆరోగ్యశ్రీ వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఓడిపోతామని బిజెపి, ఇప్పటికే ఓడిపోయి ఉన్న బిఆర్‌ఎస్ పార్టీ ప్రజాపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేస్తున్నాయని ఆమె మండి పడ్డారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం నాగు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు. పోరాటల ద్వారా సాధించు కున్న ములుగు జిల్లాను తరలించడం లేదని, అది కేవలం దుష్ప్రచారం అని ఆమె తెలిపారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ములుగు జిల్లా ఏర్పాటు చేసినప్పటికీ నిధులు కేటాయించకుండా అభివృద్ధి చేయలేదని అన్నారు. వెనుకబడి ఉన్న ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని సీతక్క తెలిపారు. ఏటూరునాగారం డివిజన్, మల్లంపల్లి మండలం ప్రకటించినప్పటికీ ఎలాంటి జీఓ గాని గెజిట్ గా లేకుండా కేవలం సభలకు బిఆర్‌ఎస్ ప్రభుత్వం పరిమితం చేసిందని పేర్కొన్నారు.

